దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 273 | ది. 7-1-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే

- గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది....ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి
- మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్ గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తా
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు
- స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**కుప్పం,జనవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.

**కుప్పంలో అభివృద్ధి పరుగులు..** 2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ %-% 2029 రూపొందించామని అన్నారు.

**ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం..** గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు . రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దురదృష్టవశాత్తు దేవాలయం లాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి

- 7లో

# గేర్ మార్చిన పవన్, పట్టు బిగిద్దాం-
# 40 శాతం వాటా మాదే..!!



**అమరావతి,జనవరి 6 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీ బలోపేతం కోసం జనసేన కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. పార్టీ ప్లీనరీ వేదికగా భవిష్యత్ ప్రణాళికలు ప్రకటించనుంది. ఇదే సమయంలో క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కొత్త నిర్ణయాలకు సిద్ధం అవుతోంది. ఇక.. నామినేటెడ్ పదవుల్లోనూ 30-40 శాతం దక్కేలా పార్టీ నాయకత్వం ఒత్తిడి తెస్తోంది. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే సొంతంగా ఎదిగేలా స్కెచ్ సిద్ధం చేస్తోంది.

**ఇదే సరైన సమయం..** జనసేన బలోపేతం పైన పవన్ ఫోకస్ చేసారు. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే పార్టీ మరింతగా ఎదిగేలా ప్లాన్స్ సిద్దం అవుతున్నాయి. సొంతంగా బలం పెంచుకోవటం కోసం కొత్త ప్రణాళికలతో ముందుకు వస్తున్నారు. ఇందుకు పార్టీ ప్లీనరీ వేదిక కానుంది. మూడు రోజుల పాటు పిఠాపురం వేదికగా జరిగే పార్టీ ప్లీనరీలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీ సభ్యత్వం, కమిటీల నియామకం తో పాటుగా భవిష్యత్ ప్రణాళికలు.. లక్ష్యాలను పవన్ ఆవిష్కరించనున్నారు. తాజా ఎన్నికల ద్వారా రాజకీయంగా దక్కిన పట్టు మరింత పెంచుకునేలా వ్యూహాలు సిద్దం చేస్తున్నారు.

**సొంతంగా ఎదిగాల్సిందే..** ఇదే సమయంలో ప్రస్తుతం ప్రకటిస్తున్న నామినేటెడ్ పదవుల్లో 30 నుంచి 40 శాతం వరకు పార్టీకి దక్కేలా ఒత్తిడి తేవాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. పార్టీ అగ్రనేతలు ఈ మేరకు జిల్లాల నాయకులకు సూచనలు చేసారు. ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు జనసేన కీలక నేతలు స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు కేటాయించాలని కోరాలని సూచించారు. ఏదైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే నుంచి స్పందన సరిగ్గా లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల పాటు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టామని.. ఇప్పుడు పార్టీ బలోపేతానికి అందరం కలిసి పని చేయాలని నిర్దేశించారు.

**కేడర్ కు దిశా నిర్దేశం..** సార్వత్రిక ఎన్నికలకు కేడర్ ఏ విధంగా పని చేసిందో.. పంచాయితీ ఎన్నికల కోసం అదే స్పూర్తి తో పని చేయాలని సూచించింది. కొన్ని నియోజకవర్గాల్లో జనసేన నాయకులకు, కేడర్‌కు గుర్తింపు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. గోదావరి, రాయలసీమ జిల్లాల నాయకులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకుని, తాము చెప్పిన విధంగా ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని సూచించారు. అయినా, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే నాయకత్వం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. దీని ద్వారా పార్టీ ప్లీనరీ నాటికే ఒక స్పష్టమైన ప్రణాళిక ఖరారు చేసి.. పిఠాపురం నుంచి కొత్త రోడ్ మ్యాప్ ప్రకటించేలా కసరత్తు కొనసాగుతోంది.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా నిబంధనలు సరళతరం చేస్తున్నాం

- బిల్డర్లు,డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి
- రెండు రోజుల్లో భవన నిర్మాణాలకు కొత్త రూల్స్ జారీ చేస్తాం
- రెరా,టీడీఆర్ ల పెండింగ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరిస్తాం
- ఏపీ రెరా లో గ్రీవెన్స్ స్పెషల్ డ్రైవ్ తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ..



**విజయవాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని. దానికనుగుణంగానే నిబంధనలు సరళతరం చేస్తున్నామన్నారు మంత్రి నారాయణ...రెరాలో అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కా రంపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు.విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి,రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. క్రెడాయ్,నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు...ప్రతి దరఖా స్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

**బిల్డర్లు,డెవలపర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి..** భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు

- 7లో

# 9న న్యూ ఎనర్జీ పాలసీ ప్రకటన

- దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించడానికి దోహదం
- మిగులు విద్యుత్తు తో దేశానికి ఆదర్శంగా తెలంగాణ
- గత పది సంవత్సరాలు న్యూ ఎనర్జీ పాలసీని రూపొందించని గత సర్కార్
- 2030 నాటికి 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేసిన ప్రజా ప్రభుత్వం
- 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించిన ప్రజా ప్రభుత్వం
- రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్ కో, ఏ ఈ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**హైదరాబాద్,జనవరి 6 (వార్తాప్రభ) :** దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించే విధంగా ప్రజా ప్రభుత్వం ఈ నెల 9న న్యూ ఎనర్జీ పాలసీని ప్రకటిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్లానింగ్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. సోమవారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెన్కోలో ఉద్యోగం పొందిన 315 మంది AE లకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. గత పది సంవత్సరాలు పాలన చేసిన గత ప్రభుత్వం రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను మిగులు విద్యుత్తు ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు అందులో భాగంగానే నూతన ఎనర్జీ పాలసీని తీసుకురావడం వల్ల దేశ, విదేశాల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడానికి అవకాశం ఉండటంతో ఈ నెల నాలుగున జరిగిన క్యాబినెట్ సమావేశంలో న్యూ ఎనర్జీ పాలసీని ఆమోదించామని వివరించారు. దేశంలో ఇతర రాష్ట్రాల అమలు చేస్తున్న ఎనర్జీ పాలసీ తో పాటు మన రాష్ట్రంలో అందుబాటులో రెనేవబుల్ ఎనర్జీ ఉత్పత్తికి కావలసిన అన్ని అంశాలను అధ్యయనం చేసి న్యూ ఎనర్జీ పాలసీని తయారు చేసినట్లు చెప్పారు. 2030 సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్రానికి కావలసిన గరిష్ట విద్యుత్ డిమాండ్ 22,448 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నదని వివరించారు. అదే విధంగా ట్రాన్స్ మిషన్ వ్యవస్థను కూడా అందుకు తగ్గట్టుగా విస్తరిస్తున్నట్లు చెప్పారు. మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో భాగంగా రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ నీ ఉత్పత్తి చేయడానికి కావలసిన ప్రణాళికను తయారు చేసుకుని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. రామగుండంలో జెన్కో సింగరేణి సంస్థ కాలరీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న నైనీ బ్లాకును గాలికి వదిలేసి పట్టించుకోలేదన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందల మంత్రిత్వ శాఖ బాధ్యతలు

- 7లో

# వార్తాప్రభ క్యాలెండర్ ను ఆవిష్కరించిన - ఎమ్మెల్యే బోడె ప్రసాద్





**కంకిపాడు,జనవరి 6 (వార్తాప్రభ) :** పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం శాసన సభ్యులు బోడె ప్రసాద్ 2025 నూతన సంవత్సర వార్తా ప్రభ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి లాగా దినపత్రి కలు పనిచేయాలన్నారు, ప్రభుత్వ సం క్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై ఎప్ప టికప్పుడు వాస్తవాలను ధృవీకరించుకొని వార్తలు ప్రచురించాలని తెలిపారు. వార్తా ప్రభ వార్తలు ప్రచారంలో ప్రత్యేకతను చాటుకుంటుందని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనుమోలు ప్రభాకర్, కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అప్పుల మయంగా మారింది : నల్లారి కిరణ్ కుమార్



**విజయవాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** నేను ముఖ్యమంత్రి పదవి ఎవరినీ అడగలేదు. ఇందుకోసం ఎవరికీ కప్పు టీ కూడా ఇవ్వలేదు. పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించాలి అని మాజీ ముఖ్యమంత్రి బీజేపీ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి చాలా సార్లు చెప్పాను. వాళ్లు వినకపోవడంతోనే నేను మీడియా ముందుకు వచ్చా. నరేంద్ర మోడీని మూడు నెలల ముందు కలిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. ఇప్పటికీ కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాలకూ సమస్య ఉంది. ఆంధ్రప్రదేశ్ కు పోలవరం ఒక వరం. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి. 23 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7, లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి పోలవరంతోనే సాధ్యం. పక్క రాష్ట్రాలతో త్వరగా ఒప్పందాలు పూర్తి చేసుకోవాలి. కృష్ణా జలాల్లో ఏపీ, తెలంగాణాలకు జరిగిన అన్యాయంపై నేను సీఎంగా ఉన్నప్పుడు సుప్రింకోర్టులో స్టే తెచ్చాం. ఆ స్టే ఇప్పటికీ అలాగే ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసికట్టుగా కృష్ణా జలాల వినియోగంపై శ్రద్ద పెట్టాలి.

# పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుంది

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- పుస్తక పఠన ఆవశ్యకత బాహ్య ప్రపంచానికి తెలిపేలా పుస్తక ప్రియుల పాదయాత్రలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో పాల్గొని అనంతరం పుస్తక స్టాళ్లను సందర్శించిన మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్
- కూటమి ప్రభుత్వంలో భాషా, కళా, సాంస్కృతిక, పుస్తక వికాసం జరుగుతుందని వెల్లడించిన మంత్రి దుర్గేష్



**విజయవాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ విజ్ఞానం వస్తుందని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. జనవరి 2 నుండి 12 వ తేదీ వరకు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని సోమవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా కీ.శే. రామోజీరావు పేరుతో ఏర్పాటు చేసిన సాహిత్య వేదికపై పుస్తకంతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అంతకుముందు సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. పుస్తక పాదయాత్రలో పాల్గొన్న తొలి మంత్రిని అని చాలా మంది అన్నారని తెలుపుతూ బయటి ప్రపంచానికి పుస్తక పఠన ఆవశ్యకతను తెలిపేందుకు నడవడం తన విద్యుక్త కర్తవ్యమన్నారు. తద్వారా పుస్తక పఠనంపై పలువురికి ఆసక్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం తగ్గిపోతున్న క్రమంలో ముప్పును గ్రహించి రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్ తక్షణమే ఆ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భాష, కళలు, సంస్కృతి పట్ల ప్రత్యేక అభిమానమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భాషా వికాసం, కళా, సాంస్కృతిక వికాసం, పుస్తక వికాసం జరుగుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రతి ఒక్కరం సహకరిద్దామని పిలుపునిచ్చారు. అద్భుతంగా చదివే లక్షణమున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు పలు పుస్తకాలు బహుకరించి ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుస్తక మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో, వస్తున్న సాంకేతిక విప్లవంలో కంప్యూటర్లు, ఫోన్లు తదితర పరికరాల రూపంలో ప్రపంచం అరచేతిలో ఆవిష్కరించబడుతోందన్న మాట వాస్తవమన్నారు. అయినప్పటికీ ఏదేని ఒక విషయానికి సంబంధించిన సమగ్ర సమాచారం రావాలన్నా, పూర్వాపరాలు తెలియాలన్నా, విశ్లేషించాలన్నా, సంపూర్ణ అవగాహన కల్పించే విషయంలో పుస్తకాన్ని తలదన్నే పరికరం రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. నూటికి నూరు శాతం పుస్తకాలు బాగా చదివే వారికి సంపూర్ణ విజ్ఞానం వస్తుందన్నారు. ఏ రంగంలోని వ్యక్తులైనా పుస్తకాలు బాగా చదివి ఉంటే వారి విజ్ఞానం, సమస్యను గ్రహించే పద్ధతి, ఆ సమస్యకు పరిష్కారం చూపించే నేర్పు భిన్నంగా ఉంటుందని ఉదహరించారు. పుస్తకాలు బాగా చదివే వ్యక్తులు అద్భుతంగా రాణించారని పేర్కొన్నారు. ఉదాహరణకు

- 8లో

# రాష్ట్ర స్టేట్ జనరల్ సెక్రెటరీల ప్రమాణ స్వీకారోత్సవం



**విస్సన్నపేట,జనవరి 6 (వార్తాప్రభ) :** ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఆర్టిఐ విభాగానికి వి రాంబాబు మరియు ఎన్ సూరిబాబులు నియామక పత్రం అందుకొని ఘనంగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ప్రజాసంకల్ప వేదిక ఫౌండర్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది ఎం రంగసాయిరెడ్డి ఆధ్వర్యంలో వి రాంబాబు నియామక పత్రం అందుకున్నారు. విస్సన్నపేట మండలం సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ అధ్యక్షుడు సర్వేశ్వరరావు వారికి అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు కృషి

● ఏపీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి.





**కాకినాడ,జనవరి 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉద్యోగుల డిమాండ్ల సాధనకు ఏపీ ఎన్జీఓ సంఘం కృషి చేస్తోందని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి వెంకట శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ అన్నారు. కాకినాడ జిల్లా ఎన్జీఓ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సోమవారం ఎన్జీఓ భవన్ లో జిల్లా అధ్యక్షులు జి.రామమోహన రావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో సంఘ స్వంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఉపాధ్యాయ,ఉద్యోగ,విశ్రాంత ఉద్యోగుల పీఆర్సీ, ఐఆర్, డీఏ బకాయిల విడుదల కొరకు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామన్నారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కాకినాడ .రాబోయే ఉద్యమాలకు ఉద్యోగులు తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఎన్జీఓ అసోసియేషన్ కాకినాడ యూనిట్ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామమోహన రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ,మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తిమూర్తి బాబు,సరేళ్ళ చంద్రరావు, పి.రాజబాబు, కెవిఎస్వి. ప్రసాద్, పి.పాండురంగారావు, ప్రసాద్, వి.కమల, మాజీ నాయకులు ఆచంట రామారాయుడు, బూరిగ ఆశీర్వాదం, పలు ప్రభుత్వ విభాగాలు ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాలో సావి గోల్డ్ అండ్ డైమండ్స్ శుభారంభం





**విజయవాడ, జనవరి 6 (వార్తాప్రభ) :** 90 సంవత్సరాల ఆపరమిత నైపుణ్యాన్ని ప్రాతిపదికగా తీసుకొని, సావి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను విజయవాడ బందర్ రోడ్ లో ప్రారంభించారు. సావి వద్ద, లగ్జరీ మరియు వ్యక్తిగతీకరణ కలుస్తాయి. మేము కేవలం ఆభరణాలు మాత్రమే కాకుండా, సొగసును మరియు వ్యక్తిగతతను ప్రతిబింబించే అనుభూతిని అందిస్తున్నాము. ప్రత్యేక ఆభరణాల తయారీ నుండి వారసత్వ ఆభరణాల పునరుద్ధరణ వరకు, మా సేవలు ప్రతి అవసరాన్ని తీర్చగలవన్నారు. వధు వరుల కోసం ప్రత్యేక డిజైన్స్ ఉన్నాయన్నారు. ఇప్పటివరకు వధువులకోసం ఏక్కవ డిజైన్స్ ఉండేవని మా షోరూంలో పెళ్ళి కొడుకులకు కూడ ప్రత్యేక అభరణాల ఉన్నాయని తెలిపారు. ఎక్కడ లేని విధంగా వధువరులు పెళ్ళి దుస్తులతో అభరణాలు అలంకరించుకొని మ్యాచ్ అవుతాయా లేదా అని చూసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం ఉందన్నారు. విశాలమైన స్థలంతో విజయవాడలోనే అత్యంత పెద్ద ఆభరణాల స్టోరీగా పేరు పొందిన సావి గోల్డ్ అండ్ డైమండ్స్, బంగారం, వజ్రాలు, మరియు పోల్కీ ఆభరణాల విస్తృతమైన శ్రేణిని అందిస్తోంది. సమకాలీన డిజైన్లు మరియు శాశ్వత క్లాసిక్స్, నేటి ఆధునిక కస్టమర్ల సుకుమారమైన అభిరుచులను తీర్చడంలో సావీ విశిష్టతను ప్రదర్శిస్తుందని అని స్థాపకులు ప్రవీణ కుమార్, సుశీలకుమార్, సంజయ్ కుమార్, రుణికి జైన్, నూరజ్ జైన్, విటిన్ జైన్, వీరెన్ జైన్, మరియు మెహుల్ జైన్ తెలిపారు.

# కాగిత రాంబాబు.... శివ ప్రసాద్ వక్కపాటి కీ ఘనంగా సన్మానం చేసిన బంటుమిల్లి మీడియా ప్రతినిధులు





**కృత్తివెన్ను,జనవరి 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పెడన నియోజక వర్గం కార్యదర్శి కాగిత రాంబాబు కు, కృష్ణా జిల్లా జనరల్ సెక్రటరీ వక్కపాటి శివ ప్రసాద్ కు దుస్సాలువతో ఘనంగా సన్మానం చేసిన సీనియర్ పాత్రికేయులు సి హెచ్ మల్లికార్జున్, దుసనపూడి రాంప్రసాద్, ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరు అయిన కృష్ణా జిల్లా ఏపీఎంపిఏ ఉపాధ్యక్షులు పుట్టి కృష్ణా ప్రసాద్. ఈ సందర్భంగా కాగిత రాంబా బు , వక్కపాటి శివ ప్రసాద్ మాట్లాడుతూ తమకు ఈ బాధ్యత అందించిన రాష్ట్ర ఏపీ ఎంపిఏ అధ్యక్షులు శ్రీ వీర్ల శ్రీ రాములు యాదవ్ కు, కృష్ణా జిల్లా ఏపీ ఎంపిఏ అధ్యక్షులు మత్తి శ్రీకాంత్ కు, కృష్ణా జిల్లా ఏపీఎంపిఏ ఉపాధ్యక్షులు పుట్టి కృష్ణా ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ లకు నివాస స్థలాలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ లా కుటుంబం లోని విద్యార్థిని, విద్యార్థులకు పీజు రాయితీ , అర్హులైన జర్నలిస్ట్ సోదరులకు ఆక్రిడేషన్ కార్డుల విషయంలో యిప్పటికే సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ ఐఏఎస్, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ లకు మెమోరాండం అందించి పాత్రికేయుల హక్కుల సాధనే లక్ష్యంగా ప్రతి రోజు పోరాటం చేస్తూ, ఏపీఎంపిఏ యూనియన్ ఫలితాలు సాధిస్తుంది అని, పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి కూడా నియోజకవర్గం లోని అర్హులైన జర్నలిస్ట్ లకు నివాస స్థలాలు అతి త్వరలో అందిస్తానని హామీ యిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కడపాల నాగ ఈశ్వర్, దాసరి జోజిబాబు, ఏనుముల కొండా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైనే చెత్త..

## జనం అవస్థ డంపింగ్ యార్డ్ గా మారిన గడ్డమణుగు కె జి వై రోడ్డు

● జి.కొండూరు నుంచి చెత్త తెచ్చి గడ్డమణుగు రోడ్లపైనే వేస్తున్న వైనం ● కుళ్ళిన కూరగాయలు,జంతు కళేబరాలు సైతం దొర్లింత వాగులోనే ● గుంపులుగా చేరుతున్న కోతులు. ● పాదచారులు, వాహన చోదకులు, విద్యార్థులపై ఎగబడుతున్న కోతులు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఆ రహదారి ఇప్పుడు డంపింగ్ యార్డ్ గా మారిపోయింది.రోడ్డు రెండు వైపులా చెత్తతో నిండిపోయింది.దీంతో ఆ రహదారులు కంపు కొడుతున్నాయి. అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రజారోగ్యం చెత్తలో కలిసి పోతుంది. స్వచ్ఛ భారత్,స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని,గ్రామాల లో స్వచ్ఛత ఎక్కడా కనిపించడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వివరాలలోకెలితే....









**జి.కొండూరు,జనవరి 6 (వార్తాప్రభ) :** జి.కొండూరు నుంచి గడ్డమణుగు వెళ్లే కెజివై ఆర్ అండ్ బి రహదారులు చెత్తతో నిండిపోయి కంపు కొడుతున్నాయి. జి.కొండూరు గ్రామంలోని కొంతమంది కూరగాయల వ్యాపారస్తులు,కొబ్బరి బోండాల వ్యాపారస్తులు అలాగే కొంతమంది ఇళ్లల్లో వున్న వ్యర్థ పదార్థాలు సంచులలో తెచ్చి గెయిల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సమీపంలోని దొర్లింత వాగులో, రోడ్లపై పడవేస్తున్నారు. దీంతో ఆ ప్రాంత పరిసరాల నుంచి భరించలేని కంపువస్తుందని గడ్డమణుగు గ్రామస్తు లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళ్లిపోయిన కూరగాయలు,పండ్లు అలాగే జంతు కళేబరాలు, వ్యర్థాలు సైతం దొర్లింత వాగు వంతెన(చప్ట)వద్ద పడవేయడంతో ఆ వంతెన వద్దకు కోతులు గుంపులుగా వచ్చి చేరుతున్నాయి. కొబ్బరి బోండాల వ్యాపారస్తులు తాగి పడేసిన బోండాల ను సంచులలో తెచ్చి రహదారులపైనే పడవేసి వెళ్లిపోతున్నారు. ఆ వంతెన (చప్ట)దాటి జి.కొండూరు వైపు రావడానికి జనం నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా గడ్డమణుగు నుంచి జి.కొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్ కు వచ్చే పోయే విద్యార్థులకు కోతులు బెడద ఎక్కువైంది. ఆ దారిన వచ్చేపోయే వాహనదారులు, పాదచారుల వెంటబడి కరుస్తున్నాయి. రైతులు పొలాలకు వెళ్లాలన్నా రహదారులపై వున్న కోతులతో ఇబ్బంది పడుతున్నారు. లోయ గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం జి.కొండూరు మండల కేంద్రానికి రావాలంటే ఈ రహదారిలోనే రావాలి. గెయిల్ కంపెనీ ఎదురుగా వై జంక్షన్ వద్ద గడ్డమణుగు గ్రామం వెళ్లే రెండు రహదారుల పైన చెత్త పడవేయడంతో ఇక్కడ నిత్యం కోతులు సంచరిస్తున్నాయి. ఈ రహదారుల్లో వెళ్లాలంటేనే జనం భయపడిపోతున్నా రు. కోతులు అక్కడ నుంచి వెళ్లే వరకు విద్యార్థులు, పాదచారులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారులపై చెత్త వేయకుండా చూడాలని కోరుతున్నారు.

# ఎన్.ఎస్.ఎఫ్ రెన్యువల్ స్కాలర్షిప్ ల చెక్కులు పంపిణీ










**మైలవరం,జనవరి 6 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ రెన్యువల్ స్కాలర్షిప్ ల చెక్కులు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాలలో మొత్తం 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒకొక్కరికి 25 వేల రూపాయలు చొప్పున 30 లక్షల రూపాయల విలువగల చెక్కులు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఇప్పటివరకు నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా రూ. 87.50 లక్షలను ఎల్ బి ఆర్ సి ఈ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి చేతుల మీదుగా రూ. 27.20 లక్షలు కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి ద్వారా,మెరిట్ విద్యార్థులకు రూ. 6.20 లక్షలు చొప్పున మొత్తం 1 కోటి 20 లక్షల 90 వేల రూపాయలు విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ ల రూపంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్, చైర్మన్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్, హెల్త్ ఫౌండేషన్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ అతిధులుగా డాక్టర్ కుదుముల అనిల్ కుమార్ రెడ్డి, సి ఈ ఓ, ఏ కె డెంటల్ ఎల్ ఎల్ సి, యూ ఎస్ ఏ, ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ హెల్త్ డిస్ట్రిక్ట్ 316డి లయన్ కామినేని అచ్యుత బాబు, ప్రిసైడింగ్ ఆఫీసర్ నార్త్ సౌత్ ఫౌండేషన్ – విజయవాడ చాప్టర్ కోఆర్డినేటర్, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్స్ – డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ సూరపనేని వెంకటరత్నం, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి,ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.శివహరి ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఇంతమంది రెన్యువల్ స్కాలర్షిప్ అందుకోవడం చాలా ఆనందించతగిన విషయమన్నారు. స్కాలర్షిప్ అందుకున్న వారు భవిష్యత్ లో ఉన్నతస్థితికి వెళ్లిన తర్వాత పేద మధ్య తరగతి విద్యార్థులకు తమవంతు సహాయం చేయాలని కోరారు. కోవిడ్ సమయంలో లాక్ డౌన్ సమయంలో మెడికల్ కిట్స్, ఆహారం పంపిణీ చేసి జీవితంలో మర్చిపోలేని విధంగా సహాయ సహకారాలు అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడమని గుర్తుచేశారు. డాక్టర్ కుదుముల అనిల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతికి ఈ స్కాలర్షిప్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. డా. కె. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్ ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని దీనికి గూడూరు నాగిరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఎక్కువ మంది విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కామినేని అచ్యుత బాబు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ చదువులో,జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి అనువైన మార్గాల గురించి చాల చక్కగా వివరించారు. కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నార్త్ సౌత్ ఫౌండేషన్ వారి ద్వారా ఇటువంటి స్కాలర్షిప్స్ పొందడం నిజంగా మన కాలేజ్ కి, విద్యార్థినీ విద్యార్థులకు చాలా గర్వకారణమని, ప్రతి సంవత్సరం అన్ని సబ్జక్ట్స్ పాస్ అవుతూ స్కాలర్షిప్ పొందాలని కోరారు. వెంకటరత్నం మాట్లాడుతూ 1989 నుంచి ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థుల కోసం అమెరికాలోని చికాగో రాష్ట్రం నందు స్థిరపడిన డాక్టర్ రత్నం చిట్లూరి మరికొందరి ప్రవాస భారతీయుల సహకారంతో ఈ స్కాలర్షిప్స్ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం అతిధులు విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందజేశారు. అతిధులను శాలువా, మెమొంటో లతో సత్కరించారు. ఇంతమంది కి స్కాలర్షిప్స్ రావడానికి కృషి చేసిన గూడూరు నాగిరెడ్డి ని కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు అభినందించారు. యజ్ఞప్రియ, ప్రసూన, చంద్రిక లు గణేశుని ప్రార్ధనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా ,స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థులు సమాజానికి సేవ చేయాలనే ఎన్ ఎస్ ఎఫ్ ప్రమాణంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్స్ ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైద్యం నిమిత్తం మహిళకు సహాయం అందించిన హనుమాన్ జంక్షన్ మానవత




**హనుమాన్ జంక్షన్, జనవరి 6 (వార్తాప్రభ) :** మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే హనుమాన్ జంక్షన్ కృష్ణానగర్ కు చెందిన దూదిగం కనకారావు కుమార్తె హైమావతి నరాల బలహీనతతో బాధపడుతున్నది. ఆమెకు వైద్య నిమిత్తం ఆర్థిక సహకారంగా 5,000 వేల రూపాయలు సోమవారం ఉదయం ఏలూరు రోడ్డులోని మానవతా కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత రాష్ట్ర కన్వీనర్ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, మానవత అధ్యక్షులు గూడపాటి జయరామ చంద్రరావు, పాబోలు గణేష్ బాబు , జన్యావుల వీర వెంకట సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, కూరెళ్ల సుబ్బాచారి, వడ్డి రాజేశ్వరరావు, రేవిణిశెట్టి సూర్యనారాయణ ,చెక్కా సుబ్బారావు , దయాల ప్రభాకరరావు, కొట్నాని కేశవరావు , పి. వి. ఎస్. చలం, నారాయణపురపు చెన్నకేశవరావు, బెజవాడ శ్రీరామ మూర్తి, మరీదు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లీలా కళ్యాణి సాధన క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**కాజులూరు,జనవరి 6 (వార్తాప్రభ) :** అసోసియేషన్ అలెన్సు క్లబ్ ఇంటర్నేషనల్ గొల్లపాలెం లీలా కళ్యాణి సాధన క్లబ్ అధ్యక్షురాలు సలాది పుష్పావతి అధ్యక్షతన కృష్ణ చైతన్య సహకారంతో బంధన పూడి గ్రామం బిసి పేటలో గల చర్చి నందు సుమారు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 106 జిల్లా గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. సలాది పుష్పావతి చాలా మంచి మనసుతో అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గవర్నర్ వనుం శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ క్లబ్ సభ్యులు లకాని కృష్ణ, చైతన్య ,సలాది సత్యం, హనుమ ఓదూరి పాపారావు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి



**కోడూరు, జనవరి 6 (వార్తాప్రభ) :** సాగునీటి సమస్యల పరిష్కారానికి నీటి సంఘాల అధ్యక్షులు సమిష్టిగా కృషి చేయాలని తూర్పు కృష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కోడూరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద జేఈ విజయ్ కుమార్ అధ్యక్షతన కోడూరు డిసీ పరిధిలోని సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో సాగునీటి ఎద్దడి లేకుండా తగు ప్రణాళిక రచించి,అవసరమైన పనులను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ డి ఇ బాబు నాయక్ ,జేఈ కరీంమ్ డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, సాగునీటి సంఘ అధ్యక్షులు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో ధను ర్మాస ఉత్సవాలు..



**పెనుగంచిప్రోలు,జనవరి 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానములో ధనుర్మాస ఉత్సవాలను ఆలయ అర్చకులు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..**




**కుత్బుల్లాపూర్ జనవరి 6 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ గారిని పార్టీ కార్యాలయం ఇంద్రాసింగ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ భూషణం మరియు కాలనీ నాయకులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజ్ తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే గారు వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి సన్మానం చేశారు అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్పొరేటర్ ఆనంద్ కు శుభాకాంక్షలు తెలిపిన 10వ వార్డ్ ఆఫీసర్ కాసుల స్రవంతి



**కరీంనగర్ జనవరి 6 (వార్తాప్రభ) :** కరీంనగర్ మున్సిపల్ పరిధిలో 10 వ వార్డ్ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ కుమార్ ని సోమవారం అతని నివాసంలో ఇటీవల నూతనంగా నియామకం అయిన కాసుల స్రవంతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వార్డ్ అభివృద్ధిలో ఆయన సహకారం కావాలని కోరారు, అందుకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి కరీంనగర్ మున్సిపల్ పరిధిలో 10 వ వార్డ్ అన్ని వార్డ్ లలో కెల్ల అభివృద్ధిలో ముందు ఉండేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా వార్డ్ ఆఫీసర్ కాసుల స్రవంతి కి శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ మెమోరియల్ మండల్ లెవెల్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 6 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని చింతల్ హెచ్ఎంటి గ్రౌండ్ లో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17, అండర్-14 మండల స్థాయి కోకో- కబడ్డీ పోటీలు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వశిష్ట విద్యాలయం, నార్త్ సిటీ హై స్కూల్ ఇరు జట్ల మధ్య టాస్ గెలిచిన జట్టును అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల ఉత్సాహం పెరుగుతుందని, అలాగే ఈ పోటీ సమాజంలో ప్రతి సమస్యను ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యువజన నాయకులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జనవరి 6 (వార్తా ప్రభ)**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై ఆ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రివర్యులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, శ్రీ కే ఆర్ నాగరాజు గార్లతో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినీ ఝాన్సీ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , సత్యశారద అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ధర్మం వైపు నిలబడ్డ ధైర్యశాలి గురు గోవింద్ సింగ్!!

● ఆధ్యాత్మిక బోధనలు నాయకత్వానికి మార్గదర్శకాలు ● రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**ధర్మం వైపు నిలబడ్డ ధైర్యశాలి గురు గోవింద్ సింగ్ అని కొనియాడారు రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు సోమవారం బిజెపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో సిక్కు మతస్తుల గురువు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కందుల సంధ్యారాణి కర్ర సాముతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... గురు గోవింద్ సింగ్ ఆధ్యాత్మిక బోధనలు నాయకత్వానికి మార్గదర్శకాలు అని తెలిపారు. ఈ వేడుకలు సమానత్వం , ధైర్యం, నిస్వార్థతతో సహా గురు గోవింద్ సింగ్ బోధించిన విలువలను ప్రతిబింబిస్తాయి అని అన్నారు. వేడుకలలో బిజెపి నాయకులు హనుమంత్ గౌడ్, మహేష్, నర్సింగ్, రఘువీర్ సింగ్, బీమ్ సింగ్, అజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంలోనే

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ● అధికారులు నిబద్ధతతో ప్రజలకు అనుకూలంగా పనిచేయాలి ● కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ ● హాజరైన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**దంతాలపల్లి జనవరి 6 (వార్తా ప్రభ)**అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఇందిరామ్మ రాజ్యం తోనే సాధ్యమని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేయడంతో, సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో, అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన, కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు భరోసా ఇందిరమ్మ భరోసా అమలు చేయడం హర్షనీయమని అన్నారు. హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు వెనకాడవోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం రైతు రుణమాఫీ నేడు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సంతోషకరమని అన్నారు వృద్ధాప్య పెన్షన్ త్వరలో అమలు చేస్తామని అన్ని హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ కు ఎదురులేదని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని సర్వే కూడా పూర్తయిందని అన్నారు కాంగ్రెస్ నాయకులు ప్రజలతో మమేకమై పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో అధిక మెజార్టీతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని ఆయన సూచించారు. అదే తరుణంలో అధికారులు కూడా సక్రమంగా పనిచేయాలని వారి వృత్తిని



నిబద్ధతతో ముందుకు సాగాలని వారు కోరారు పలు సమస్యలపై నాయకులతో అధికారులతో విద్యుత్తు వ్యవసాయం చెక్ డ్యాములు ఎస్సారెస్పీ కెనాల్స్ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్,,పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము మండల తహశీల్దార్ చంద్ర రాజేశ్వరరావు ఎంపీడీవో వివేక్ రామ్ వ్యవసాయ అధికారిని పి వాహిని కరెంట్ ఏఈ ప్రవీణ్ డిఇ ఆర్ ఐ నజీముద్దీన్ ఏ ఈ ఓ లు దీక్షిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని రవీందర్ వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమైండ్ కు తరలించనున్నట్టు పత్రికకు వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పి సాంబయ్య



**తొర్రూర్ జనవరి 6 (వార్తా ప్రభ)**ఐదు లక్షలు డిమాండ్ చేసి రెండు లక్షల లంచం తీసుకున్నాడని ఏసీబీ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ అవినీతి అధికారి అయిన తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె జగదీష్ పై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి సీఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయంపై ఏసిబి డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు నెలల క్రితం పిడిఎస్ బియ్యం లారీని పట్టుకోవడం జరిగిందని, బియ్యం లారీ యజమాని నుండి ఐదు లక్షల రూపాయలను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే జగదీష్ డిమాండ్ చేసి 2024 అక్టోబర్ 3 తేదీన 2 లక్షల రూపాయల నగదును తీసుకోవడం జరిగిందని, మిగతా మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని, లారీ యజమాని వేధించగా వరంగల్ లో ఉన్నఏసీబీ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో, పై అధికారుల సూచనల మేరకు తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, డబ్బులు డిమాండ్ చేసినట్లుగా పూర్తి వీడియోలను రికార్డింగ్లను స్వాధీనం చేసుకుని గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారుల ముందు వీడియో




రికార్డింగ్లను పూర్తిగా వారి ముందు ప్రవేశపెట్టి సీఐ జగదీష్ ను సోమవారం తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ కస్టడీ కి తీసుకోవడం జరిగిందని, ఆయన తెలిపారు. ఇతడిని వరంగల్ ఏసీబీ స్టేషన్ కు తరలించి మంగళవారం ఉదయం ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించనున్నట్టు ఆయన వివరాలు వెల్లడించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు వికాస్ నీతి యాప్

● ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి):** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియాతో సమావేశం నిర్వహించారు ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా సకాలంలో పరిష్కరించేందుకు వికాస్ నీతి అనే యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికయ్యానన్నారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, శాసనసభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్య తాను ప్రస్తావించగా పరిష్కారం అయ్యిందని, నార్త్ హైదరాబాద్ ప్రజలకు కు మెట్రో రైల్ ఆవశ్యకతను ప్రస్తావిస్తే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డి.పి.ఆర్ లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలస్యం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ గా శైలజ రామయ్యార్ ను నియమించారని చెప్పారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా గళం వినిస్తే సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తుల పై హక్కును కోల్పోతారని ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని



వెల్లడించింది. తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్ ల వద్ద ఆర్. యు.బి.లు నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఏడాది కాలంగా పక్కా ప్రణాళికతో అవసరమైన అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుండి తీసుకు రావడంతో సక్సెస్ అయ్యానని, అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి చేశానని, ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేష కృషి చేస్తున్నానని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్, అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉన్నదన్నారు, ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యల్లో అదనపు సబ్ స్టేషన్ , కొత్తగా 100 ట్రాన్స్ఫర్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మహీంద్రా హిల్స్ లో భారీ 5ఎంఎల్ రిజర్వాయర్ నిర్మానికి విశేష కృషి చేసి సాధించుకున్నాం. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్య పై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించామని త్వరలో పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణి లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు.

# హైదరాబాద్

## రాజకీయ రంగంలోకి వచ్చే యువతకు ఆదర్శనీయులు మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్.

**-కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జనవరి 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు,బిజెపి సీనియర్ నాయకులు మారబోయిన బిక్షపతి యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాల్వవాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బిక్షపతి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టారని,ఆయన చూపించిన మార్గంలో తాను కూడా ప్రజలకు సేవ చేయాలని అభిలషిస్తున్నానని తెలిపారు.తన గురువు బిక్షపతి యాదవ్ పుట్టినరోజు నాడే తనపుట్టిన రోజు కూడా కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో బిక్షపతి యాదవ్,రవికుమార్ యాదవ్ ఆశీస్సులతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలయిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,జనవరి 5 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.యునైటెడ్ స్టేట్స్, న్యూయార్క్ నగరం నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి కుమారి మేఘన శివాష్టకం ప్రదర్శించి అలరించింది. టొరంటో కెనడా లో నాట్యకళామంజరి భరతనాట్య అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థను స్థాపించిన సంజీ పిరంతాపం శిష్య బృందం "వసంత ఉత్సవ్" కళాకారులూ రిందా ,అక్ష, ఇరా,అదితి లు భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి,నటేశ కౌతం, కీర్తనం,పాహిమాం రాజరాజేశ్వరీ,జతిస్వరం,కీర్తనం, అన్నమాచార్య కృతి,కృష్ణ లీల అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 5 (వార్తాప్రభ):**ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా సాయి హర్ష బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత బలరాం యాదవ్ నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, రమేష్ యాదవ్,రాజ మోహన్ రావు,జైపాల్ రెడ్డి,గణేష్ యాదవ్ ,ప్రేమ్ సాయి,రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా

**నారాయణపేట జనవరి 06(వార్తాప్రభ)**మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంటాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని ,పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం రోజు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ జరిగిన ధర్నాలో కార్మికుల ఉద్దేశించి వారుప్రసంగించారు .సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంలో ఉంచి వారిని పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడికి గురి చేయడం సరైనది కాదని విమర్శించారు. గత ప్రభుత్వము పి ఆర్ సి లో మినిమం బేసిక్ పేను చెల్లించే విధానాన్ని అమలు చేయకుండా జీవో నెంబర్ 60 తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు .కేటగిరీల వారీగా కనీస వేతనం 19,000 22,500 32 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవేమీ అమలు చేయడం లేదని గత ప్రభుత్వ ధమననీతికి నిదర్శనమని విమర్శించారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రెండవ పిఆర్సి లోనైనా కనీస వేతనం 26 వేల రూపాయల నిర్ణయించి ,మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు అమలు చేయాలని కోరారు.

# ఎడిటోరియల్

## లోకేష్ కి కనెక్ట్ అవుతున్న సీనియర్లు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి అయిన నారా లోకేష్ అంటే ఒకపుడు సీనియర్లు ఎందుకో దూరం పాటించేవారు. 2014 నుంచి 2019 మధ్యలో లోకేష్ కొంతకాలం మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆయన విషయంలో సీనియర్లు కొంత లైట్ తీసుకునే వారు అన్న ప్రచారం ఉండేది. తాము సుదీర్ఘ కాలం రాజకీయంగా అనుభవం సాధించామని చంద్రబాబుకే తప్ప ఎవరికీ జవాబుదారీ కాదు అన్న ఆలోచనలో నాడు కొంతమంది సీనియర్లు ఉండేవారు అని చెబుతారు. ఆనాడు లోకేష్ రెండేళ్ల పాటు మంత్రిగా ఉన్నారు. లోకేష్ కి కూడా అప్పట్లో పాలనాపరమైన అనుభవం తక్కువగా ఉండడంతో ఆయన ఎలా నెగ్గుకు రాగలరు అని భావించేవారు. అయితే లోకేష్ టీడీపీ ఓడాక రాటుతేలారు. రాజకీయంగా తనకంటూ ఒక ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. అయితే విపక్షంలోకి టీడీపీ వచ్చిన మొదటి రెండేళ్లలోనూ లోకేష్ మీద సీనియర్లు పరోక్ష కామెంట్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. పార్టీ లేదు ఏమీ లేదు అని ఒక సీనియర్ నాయకుడు మాట్లాడిన మాటలు అప్పట్లో వైరల్ అయ్యాయి. లోకేష్ మీదనే ఆయన ఈ కామెంట్స్ చేశారు అని కూడా చెప్పుకున్నారు. ఇపుడు అదే సీనియర్ నాయకుడితో సహా చాలా మంది లోకేష్ తో కనిపిస్తున్నారు. లోకేష్ నాయకత్వం వద్దు అని పార్టీలు మారిన వారు కూడా ఇపుడు కూటమి మిత్రపక్ష పార్టీలలో ఎమ్మెల్యేలుగా ఉంటూ లోకేష్ ని కలుస్తున్నారు అంటే ఆయన ప్రాభవం ఎలా ఉందో అర్థం చేసుకోవాల్సిందే అంటున్నారు. ఇక యువగళం పాదయాత్ర తరువాత పార్టీలో లోకేష్ ఇమేజ్ మారింది. అంతే కాదు పార్టీ మీద పట్టు పెరిగింది. ఎన్నికల్లో ఆయన టికెట్ల పంపిణీ విషయంలో ఈసారి చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు ఫలితంగా చాలా మంది కొత్త వారికి టికెట్లు దక్కాయి. అంతే కాదు మంత్రివర్గం కూర్పులో కూడా ఆయన మార్క్ ఉందని అంటారు. ఇక నామినేటెడ్ పోస్టులతో పాటు ఇటీవల రాజ్యసభకు టీడీపీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ లోకేష్ తన ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు దాంతో లోకేష్ పట్ల సీనియర్ల ఆలోచనలు మారుతున్నాయి. లోకేష్ తోనే ఉండేందుకు ఆయన కనుసన్నలలో పడేందుకు చాలా మంది ప్రయత్నిస్తునారు. ఆయనకు దగ్గరగా ఉంటే తమకు మరింత మేలు జరుగుతుందని భావించే వారు కూడా ఉన్నారు. ఒకవేళ సీనియర్లుగా తమకు టికెట్లు వచ్చే ఎన్నికల్లో దక్కకపోయినా వారసులకు టికెట్లు దక్కుతాయన్న ఉద్దేశ్యంతో కూడా లోకేష్ తో ఉంటున్నారు. మొత్తం మీద చూస్తే టీడీపీలో లోకేష్ ప్రాధాన్యత అమాంతం పెరిగిపోతూ వస్తోంది. అధినేత చంద్రబాబు సైతం లోకేష్ ని ఫోకస్ చేసేందుకు చూస్తున్నారు అని అంటున్నారు. రానున్న కాలంలో టీడీపీని నడిపించాల్సింది లోకేష్ కాబట్టి ఆయనకు అన్ని విషయాలు అర్థం కావాలని బాబు ఆయనకు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నారు అని అంటున్నారు. దీంతో తెలియకుండానే సీనియర్లు కూడా లోకేష్ కి కనెక్ట్ అవుతున్నారు. మరో వైపు జూనియర్లు ఎటూ లోకేష్ వైపు ఉంటున్నారు.

## ఎమ్మెల్యే వైయస్ జగన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజి మంత్రి వెలంపల్లి



,విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)లిరాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సోమవారం తాడేపల్లి లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజి మంత్రి, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి ఎమ్ డి రుహుళ్ళ, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్,విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్సీ కుల గణన పారదర్శకంగా చేయాలి- ఎమ్మార్పీఎస్

ఉరవకొండ: జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)తప్పులు లేకుండా జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఎస్సీ కుల గణన సర్వే చేయాలన్నారు. ఒకవేళ తప్పులు జరిగితే అందుకు సంపూర్ణ బాధ్యులు సర్వే అధికారులదే అంటూ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్లప్ప మాదిగ సోమవారం ఉరవకొండ తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రాజీవ్ రంజాన మిశ్రాను కమిషనర్ గా నియమించారన్నారు.

## నిజమే కదా!!

పసి పిల్లలు నవ్వితే
సిరిమల్లెలు విరిస్తే
కనువిందే చేయదా!
జాబిలిని తిలకిస్తే
వృక్షాలను పెంచితే
మమకారం పంచితే
నందనవనం కాదా!
సమ సమాజం రాదా!
ఘన కార్యాలు చేస్తే
జన హితమే కోరితే
సంబరాలు జరుగవా!
సమైక్య గీతి పాడితే
కలహాలే వీడితే
కలసిమెలసి బ్రతికితే



జగతి ప్రగతి పెరుగదా!
చేయి చేయి కలిపితే

గద్వాలసోమన్న,
ఎమ్మిగనూరు ,9966414580

# వాలంటీర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

-వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల హామీ రూ. 10 వేల జీతంను అమలు చేయాలని ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా ఇంటి వద్దకే చేరవేయాలనే లక్ష్యంతో.. 2019 జూన్ లో అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని మల్లాది విష్ణు అన్నారు. ఇందుకోసం పంచాయతీ రాజ్ శాఖ జూన్ 22న జీవో 104., మున్సిపల్ శాఖ జూన్ 23న జీవో 201 విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అంతేకాకుండా ప్రతి 50 ఇళ్లకు ఓ వాలంటీర్ ను నియమించి.. రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందన్నారు. కోవిడ్ మహమ్మారి విరుచుకుపడ్డ వేళ బాధితుల వద్దకు వెళ్లేందుకు కుటుంబసభ్యులే వెనుకాడిన సమయంలో వాలంటీర్లు మానవత్వంతో సేవలను అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గురించి ప్రధానమంత్రి, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించుకుంటున్నారంటే అది కేవలం వాలంటీర్ల వ్యవస్థ వల్లనే అన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గ్రహించాలన్నారు. అటువంటి వాలంటీర్ వ్యవస్థపై మొదటి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అక్కసు వెళ్లగక్కుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. మీ 7 నెలల పాలనా వైఫల్యం.. వాలంటీర్ల వ్యవస్థను నిండా ముంచిందని నిప్పులు చెరిగారు.

**రూ. 10 వేల జీతం హామీ ఏమైంది** ఎన్నికల ముందు వాలంటీర్లను కపట హామీలతో చంద్రబాబు, కూటమి పెద్దలు మభ్యపెట్టారని మల్లాది విష్ణు విమర్శించారు. ఉగాది పండుగ రోజున శుభవార్త అంటూ ఆనాడు పెద్ద పెద్ద మాటలు చెప్పారని.. అధికారంలోకి వచ్చిన వెంటనే జీతం రూ.10 వేలు చేస్తామంటూ కపట ప్రేమ చూపారన్నారు. వారి నైపుణ్యాలు పెంచి నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు సంపాదించుకునేలా తీర్చిదిద్దుతామంటూ నమ్మబలికారని మండిపడ్డారు. తీరా అధికారంలోకి రాగానే తనదైన శైలిలో వాలంటీర్లకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ గ్రూప్ లన్నీ డిలీట్ చేయాలంటూ ఆగష్టు 4 న అధికారులకి ఆదేశాలు జారీ చేశారని.. దీంతో 2.65 లక్షల మంది వాలంటీర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో ఓ అవినీతి వ్యవస్థను చంద్రబాబు నెలకొల్పారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కానీ నెలనెలా ఒకటవ తేదీన ఇంటికొచ్చి పింఛన్ అందించే వాలంటీర్లను ప్రజలు తమ సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తుంటారని చెప్పుకొచ్చారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను సకాలంలో చేరవేయడంలోనూ వాలంటీర్ల సేవలు అమోఘమని కొనియాడారు. కనుక ఎలాంటి వివక్ష, అవినీతికి తావులేకుండా సేవా దృక్పథంతో పనిచేసే వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గుర్తించాలని.. ఎన్నికల హామీని తక్షణమే నెరవేర్చాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ.. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. అలాగే గత 7 నెలలుగా ఇవ్వాల్సిన పెండింగ్ వేతన బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని కోరారు.

# నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల పోస్టులలో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలి

● వి ఎమ్ సి కమిషనర్ కు ఎఐటియుసి వినతి




విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) కాంట్రాక్ట్ కార్మికులకు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, మినిస్టీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రని కలిసి వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ నగరంలో జరుగుతున్న పుష్కరాలు, కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్నికలు, అత్యవసర పనులు మరియు ఈ మధ్యకాలంలో వచ్చిన వరదలు సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులుగా సుమారు 60 మంది వరకు పనిచేస్తున్నారని, వీరందరూ గత ఐదు సంవత్సరాలుగా నగరంలో జరుగుతున్న పెద్దపెద్ద కార్యక్రమాలలో పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వీరు వచ్చి పని చేయుచున్నారని అన్నారు. వీరందరికీ పారిశుధ్య పనుల పట్ల పూర్తి అవగాహన ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోవాలని కోరారు.పారిశుధ్య పనుల పట్ల వీరికి అవగాహన ఉన్నందున, గత ఐదు సంవత్సరాలగా వీరు చేసిన పనులను, వరదల సమయంలో వీరి అందించిన సేవలను గుర్తించి నగరపాలక సంస్థ నుండి తీసుకోనున్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం

డైరెక్టర్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించిన కళింగ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణమ నాయుడు

గొల్లపూడి రూరల్ జనవరి 06(వార్తా ప్రభ ప్రతినిధి):- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నెల 20వ తేదీన కళింగ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్ మరియు డైరెక్టర్ లో ను నియమించింది. కళింగ కార్పొరేషన్ చైర్మన్ గా రోనంకి కృష్ణమ నాయుడు నియామకం అయ్యారు. అదేవిధంగా కార్పొరేషన్ కు 13 మందిని డైరెక్టర్లుగా నియమించారు. డైరెక్టర్ లో ప్రమాణస్వీకారం మహోత్సవం సోమవారం నాడు గొల్లపూడి లోని బిసి కార్పొరేషన్ కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. కార్పొరేషన్ చైర్మన్ కృష్ణమ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 13 మంది డైరెక్టర్ లు గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ లుగా అట్టాడ రవిబాబ్జి, బార్ల చిన్నబాబు,మామిడి దుర్గారావు,లొల్ల రాజేష్, మొజ్జాడ నాగరాజు, పొన్నాడ రమణారావు, సీతారామాంజనేయులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వెనుకబడిన కళింగ జాతి అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలని,ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో కళింగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కార్పొరేషన్ చైర్మన్ కృష్ణమ నాయుడు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిమ్రా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి, శ్రీకాకుళం జిల్లా





బిజెపి అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త కూన ఫాల్గునరావు, కళింగ కుల ప్రముఖులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోపు సమస్యలను పరిష్కరించాలి

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు






విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును అధికారులందరూ నిర్ధారించిన గడువులోపు పరిష్కారం అందించాలని, ప్రతి సమస్యను స్వయంగా తామే ఫిర్యాదారుల వద్దకు వెళ్లి సమస్యను కచ్చితంగా తెలుసుకొని సంపూర్ణమైన పరిష్కారాన్ని అందించాలని అన్నారు. సమస్యలు పునరావతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం నందు 5 , రెవెన్యూ 3 , ఎస్టేట్ నందు 1 , అడ్మినిస్ట్రేషన్ నందు 1 ఫిర్యాదులు అందాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, సూపర్ ఇండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యకుమారి, స్పీచ్ సత్యనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఆర్ఎఫ్ఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ

గ్లోబల్ ప్రొఫెసనల్స్ సర్వేసెస్ కంపెనీలో 21 మందికి ఉద్యోగావకాశాలు



విజయవాడ పశ్చిమ,డిసెంబరు 6,(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రముఖ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. తమ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొత్తం 21 మంది రూ.3.44 లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపికయ్యారన్నారు. మారుతున్న సాంకేతిక విజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలలో తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులకు ప్రాంగణ ఎంపికల్లో నిర్వహించే ఇంటర్వ్యూల్లో మంచి మార్కులు సాధించినట్లు ప్లేస్ మెంట్ అధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం. వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి, సత్కరించారు.

## చదువు జీవితాన్ని మంచి మార్గంలోకి మార్చే సాధనం-నాగేశ్వర రెడ్డి



రెడ్డిగూడెం జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామం కేజీబీవీ స్కూల్ లో చదువు వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా ఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చదువు కేవలం భవిష్యత్తు మాత్రమే కాదు, అది జీవితాన్ని మంచి మార్గంలో మార్చే సాధనం" అని చెప్పారు. నాగేశ్వరరెడ్డి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతు.ఈ మాటలు విద్యార్థులకు చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, అది వారి జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకురాగల శక్తి కలిగిన సాధనమని స్పష్టంగా తెలియజేస్తాయి అని అన్నారు . జీవితంలో స్థిరత్వం, విజయానికి చదువే బలమైన పునాది అని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో యూ టీ ఎఫ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపిన నాగేశ్వరరెడ్డి



రెడ్డిగూడెం జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులు మండల తె దే పా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోసం ఈ రోడ్డు ఉపయోగపడుతుందని, . రోడ్డు నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌలభ్యం కలుగడమే కాకుండా, అభివృద్ధి దిశగా రెడ్డిగూడెం యాదవ బజార్ లో కీలక ముందడుగు పడిందనీ అన్నారు .ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి తమ కృతజ్ఞతలను వ్యక్తం చేస్తూ, రెడ్డిగూడెం లో రోడ్లకు మద్దతు అందించిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి రోడ్లు శుభప్రదమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, జనలపాటి వేణుగోపాల్ రెడ్డి, ఉయ్యూరు రమేష్ రెడ్డి, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, చాట్ల చందా మల్లాది పోతురాజు పిడపర్తి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చికిత్సకు ఆర్థిక సాయం

పాఠశాల ఉపాధ్యాయుడు ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తి తో సాయం అందించిన ఆయన స్కూల్ మిత్రులు



ఇబ్రహీంపట్నం జనవరి 06(వార్తా ప్రభ ప్రతినిధి):- మండల పరిధిలోని కాచవరం ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ప్రవల్లిక చికిత్సకు నాకు చెందిన బట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. ప్రవల్లిక 6 నెలల క్రితం ఆడుకుంటూ ప్రమాద వశాత్తు డాబా పై నుండి పడి కాలు విరిగింది. వైద్యులు కాలుకి సర్జరీ చేసి రాడ్స్ వేసారు. ఎదిగే వయసు కావటం వలన, పాప ఎదుగుదలకి అడ్డు కాకుండా మరల సర్జరీ చేసి రాడ్స్ తొలగించాలని వైద్యుల తెలిపారు. ప్రవల్లిక కు తండ్రి లేరు, తల్లి ఆపరేషన్ చేయించడానికి పడుతున్న ఇబ్బందులను పాఠశాల ఉర్దూ టీచర్ మహమ్మద్ ఇర్ఫాన్ పాషా తన సహచరులకు తెలపడంతో వారు 15000 ఆర్థిక సాయం అందించారు. ఎన్నారై బండారు చైతన్య, 1993-94 పూర్వ విద్యార్థులు, ఉబేదుల్లా ఖాన్,అబ్దుల్ కలాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని పాల్గొన్నారు.

# "ప్రణాళికాబద్ధంగా శ్రమ పడితే సాధించలేనిది లేదు

**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేటి విద్యార్థులు, యువత నేడు లభ్యమవుతున్న వనరుల్ని ఉపయోగించుకొని ప్రణాళికాబద్ధంగా శ్రమ పడి, విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని... కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులను స్మరిస్తూ నిర్వహించిన" విద్యావకాశాలు- ఉద్యోగాల సాధన" అనే అంశంపై నిర్వహించిన విద్యా ఉద్యోగ అవకాశాల స్ఫూర్తిదాయక సదస్సులో వివిధ రంగాలలో నిపుణులైన పలువురు వక్తలు ఉద్బోధించారు.సమావేశానికి వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి వై. సత్యనారాయణ సారద్యం వహించారు .తొలుత కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు ,చైర్మన్ డాక్టర్ ఈ.వి నారాయణ మాట్లాడుతూ తాము చదువుకునే రోజులలో గైడ్ చేసిన వారుఎవరు లేరని, అవకాశాలను తాము తెలుసుకునేసరికే వయస్సు మించి పోయిందన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని, నేటి విద్యార్థులను యువతను గైడ్ చేసేందుకు, శిక్షణ ఇచ్చేందుకు కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వంటి సంస్థలు ప్రతిభగల పేద, మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు కుల మతాలకతీతంగా ప్రోత్సహించడమే తమ సంస్థల లక్ష్యం అన్నారు. ఆ లక్ష్యసాధన కోసమే వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్యపురంలో ప్రకృతిఅలలారే పచ్చని వాతావరణంలో కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనాన్ని నిర్మించామన్నారు .నామమాత్ర ఫీజులతో ,అత్యాధునిక ప్రమాణాలతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. యువత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సదస్సులో ఆన్లైన్ ద్వారా వర్చువల్ గా ప్రసంగించిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి బి. అనిత మాట్లాడుతూ నేటి యువతకు విషయపరిజ్ఞానం ,సంభాషణ చాతుర్యంతో పాటు మంచి భవిష్యత్తు ప్రణాళిక ఉండాలన్నారు .నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే లక్షణం కలిగి ఉండాలన్నారు. సభలో పాల్గొన్న ఆదాయ పన్ను శాఖ విశ్రాంత ప్రధాన అధికారి ఎం .తిరుమల కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు యువత తొలుత ఏమి చదవాలి? ఎలా చదవాలి ?ఎక్కడ మొదల పెట్టాలి? అనే అంశాలపై సంపూర్ణ స్పష్టతఉండాలన్నారు. ఎవరైనా విజ్ఞానాన్ని నాలుగు రకాలుగా పొందుతారని, మొత్తం నాలుగు వంతులలో మొదటి వంతు తల్లిదండ్రులు పెరిగిన వాతావరణం ద్వారాను, రెండో వంతు గురువుల ద్వారాను ,మూడో వంతు పుస్తకాల ద్వారాను, నాలుగో వంతు స్వయం అనుభవం ద్వారాను పొందుతారు



అన్నారు. వీటిలో మొదటిది తప్ప మిగతా మూడు భాగాల్ని విజ్ఞానాన్ని సంపాదించడం పూర్తిగా మన చేతుల్లోనే ఉందన్నారు .నేటి విద్యార్థులు, యువత ప్రపంచంలో పోటీ పడాలంటే, పోటీ పరీక్షల విజయం సాధించాలంటే తప్పనిసరిగా ఇంగ్లీషు , మాతృ భాషలలో ప్రముఖ దినపత్రికలను క్రమం తప్పకుండా చదవాలన్నారు. అంతేకాకుండా వాటిలోని ముఖ్యాంశాలను రాసుకోవాలన్నారు .ఒకసారి రాయడమంటే పదిసార్లు చదివినట్లు అన్నారు .ప్రముఖ రచయితల మంచి పుస్తకాలను చదివి అవగాహన చేసుకోవాలన్నారు. అంతేగాక ఆ అంశాల గురించి తమలో తాము చర్చించుకోవాలన్నారు. ఎవరైనా ఒక పాఠ్యాంశం వింటే 50% గుర్తుంటుంది అన్నారు. అదే చదివితే 65% ,రాస్తే 70 శాతం ,చూస్తే 80 శాతం, చేస్తే 100% గుర్తుంటుంది అన్నారు. ప్రణాళిక బద్ధంగా కఠిన శ్రమ చేస్తే ఎలాంటి ఉద్యోగమైనా వచ్చి తీరుతుందన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారి మస్తానయ్య మాట్లాడుతూ ఏ ఒక్కరి విజయానికైనా మేధాశక్తి ,గైడెన్స్ ,డిసిప్లిన్ అంటే క్రమశిక్షణ, హార్డ్ వర్క్ అనేవి కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఇవే విజయాలను అపజయాలను నిర్దేశిస్తాయన్నారు .వాటిలో హార్డ్ వర్క్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. యువత చిన్న వయసు నుండి తమ వృత్తి ,ప్రవృత్తరతో పాటు సామాజిక బాధ్యతనుకూడా స్వీకరించాలన్నారు.అప్పుడే సమాజం బాగుంటుందన్నారు. సదస్సులో పాల్గొన్న యోగి వేమన విశ్వవిద్యాలయం పర్యావరణ శాఖ ఆచార్యులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు ఏ పోటీ పరీక్ష లోఅయిన 40 శాతం ప్రశ్నలు పర్యావరణానికి సంబంధించినవి ఉంటున్నాయి అన్నారు .ఏ ప్రశ్నకు ఎంతవరకు అడిగారో అంతవరకే రాయాలని అందులోనే అన్ని అంశాలు ఉండాలన్నారు. అడిగిన అంశాలు కాకుండా ఇతర అంశాలు ఎన్ని రాసిన మార్కులు పెరగవు అన్నారు. నేడు భూమి, నీరు, గాలి సమస్తము కలుషితమైపోతున్నాయని అందువల్ల జీవరాసుల మునగడ ప్రమాదకరంగా మారుతుంది అన్నారు. కనుక పర్యావరణాన్ని రక్షించుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు .ఎస్ డి ఏ డబ్ల్యు సి డైరెక్టర్ ఎంఏ కుమార్ రాజా మాట్లాడుతూ ఏ పరీక్ష లోనైనా విజయం సాధించాలంటే 95% హార్డ్ వర్క్ పైన, మిగిలిన ఒక శాతం మాత్రమే ప్రేరణ వంటివి పాత్ర వహిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఊహాజనితంగా కాకుండా వాస్తవికతతో ఆలోచించాలన్నారు .ఇంగ్లీషు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అవుతోందన్నారు. పరీక్షలకు ప్రాక్టికల్ గా ప్రిపేర్ అవ్వాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మోడల్ పరీక్షలు రాస్తే , ఆ మూడు గంటల వ్యవధిలో అన్ని ప్రశ్నలకు, అడిగిన మేర సమాధానం రాసేలా ,రాయగలిగేలా ప్రాక్టీస్ చేయాలన్నారు .ఆ విధంగా చేతిని కూడా ప్రిపేర్ చేయాలన్నారు. అలానే మూడు గంటలు కదలకుండా కూర్చోవడం, మనసును పరీక్ష పైనే లగ్నం చేయడం , ఆహారం గురించి ఆకలి గురించి ఆలోచన రాకుండా దృష్టంతా పరీక్ష పైనే కేంద్రీకరించేలా మన శరీరాన్ని ప్రిపేర్ చేయాలన్నారు. అప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి వై సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట మహిళా టీచర్ సావిత్ర పూలేనని ,ఆమెను టీచర్ గా చేసిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఇద్దరు నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఎన్నో సమస్యల నడుమ , గడ్డు సమాజ పరిస్థితులను,ఒడు దుడుకులను ఎదుర్కొని ఆమె విద్యాభ్యాసం సాగించిందని తర్వాత టీచరుగా కూడా ఎన్నో అవమానాలను భరించి ఆనాటి విద్యార్థులకు విద్యను బోధించిందన్నారు. నేటి పరిస్థితులు అందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని... నేటి యువతకు ఎన్నో సదుపాయాలు ,అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఎక్కువమంది ఉద్యోగార్థులు కావాలన్నదే లక్ష్యమన్నారు. సదస్సులో డాక్టర్ నారాయణ, ప్రసాద మూర్తి తదితరులు ప్రసంగించారు. సదస్సు ప్రారంభంలో అతిథులు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో గౌడ జన సేవా సమితి సభ్యులు పామర్తి సాంబశివరావు ,జల్లెడ శ్రీనివాసరావు ,వాకా రాంగోపాల్ గౌడ్ ,బెల్లంకొండ సదాశివ గౌడ్ ,డాక్టర్ టి .సేవ కుమార్ ,డాక్టర్ కృష్ణ ,కంచర్ల యాలాద్రి ,అధిక సంఖ్యలో పోటీ పరీక్షల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఒక వరం-శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 6 (వార్తప్రభ)** పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారు అని అన్నారు.ఈ పథకం వల్ల 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందన్నారు. మధ్యాహ్నం భోజన పథకానికి రాబోయే 3 నెలల కోసం తమ ప్రభుత్వం రూ.27.39 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతో పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యకు సంబంధించి డ్రాప్ అవుట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో సదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పస్తులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండబోదన్నారు. విద్యతోనే పేదల తలరాతలు మారుతాయి అని, ఆర్థిక అవకాశాలు మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,డీసీ 4 కెనాల్ చైర్మన్ చిట్టూరి సుభాష్, మాడుగుల సురేష్ (పోలంపల్లి), పెంటేల నరేష్, కన్న రవి, బొల్లు వెంకటేశ్వరరావు, కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "92" ఫిర్యాదులు.





**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం తెల్సిందే.ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 92 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 21, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 8, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 8, భూవివాదాలకు సంబంధించినవి 18, మరియు వివిధ మోసాలకు సంబంధించినవి 7, దొంగతనాలకు సంబంధించినవి 11, కొట్లాటకు సంబంధించినవి 5, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 14, మొత్తం 92 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## కొండపల్లి దర్గా ఉరుసు మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే చొరవతో ఉరుసు మహోత్సవానికి ప్రత్యేకంగా కాలినడక దారి ఏర్పాటు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య
- ఈనెల 9 10 11 తేదీలలో జరగనున్న కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలు

**ఇబ్రహీంపట్నం జనవరి 06(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఈనెల 9, 10,11 తేదీలలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలకు అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. ఉరుసు మహోత్సవానికి వచ్చే వృద్ధులు, వికలాంగులు, మహిళలకు, పిల్లలకు ఇరుకుగా ఉన్న బ్రిడ్జి అసౌకర్యంగా ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చోరవతో వీటీపీఎస్ అధికారులతో మాట్లాడి కాలినడక దారి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.స్థానికంగా ఉన్న వివిధ శాఖల అధికారులకు ఇప్పటికే ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచనలు చేసినట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఉరుసు విజయవంతం చేయడానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, వీటిపిఎస్ అధికారులకు, స్థానిక నాయకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న కాలినడక దారిని సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.కుల మతాలకు అతీతంగా లక్షలాదిగా భక్తులు హాజరై బాబా వారి ఆశీస్సులు పొందాలని, మూడు రోజులపాటు భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.డాక్టర్ ఎన్టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, మాట్లాడుతూ అందరి విజ్ఞప్తి మేరకు కాలినడకన దారి ఏర్పాటు చేశామని, ఉరుసు మహోత్సవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ రమణ మూర్తి, ఉరుసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సచివాలయంలో ఎస్సీ కులగణన వివరాల ప్రదర్శన



**కలువాయి జనవరి 6 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని సచివాలయాలలో ఎస్సీ కులానికి సంబందించిన టువంటి వారి వివరాలు కనపరచడం జరిగింది.అయితే కులము ఎస్సీ అని మరియు ఉపకులము మాదిగకు బదులు అరుందతీ యులుగా కొందరికి నమోదు కావడం జరిగినదని ఉపకులమును మాదిగ చేయాలని ఎంఆర్పిఎస్ నాయకులు తహశీల్దారుని కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అద్యక్షులు దండు భార్గవ్ మాదిగ టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సూరిపోగు నరసింహులు ఎంఈఎఫ్ మండల నాయకులు దండు రాజా ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రికి మారనున్న పుట్లూరు, యల్లనూరు పోలీస్ స్టేషన్లు

**శింగనమల జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)**శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు, యల్లనూరు పోలీస్ స్టేషన్లు అనంతపురం రూరల్ సబ్ డివిజన్ నుంచి తాడిపత్రి సబ్ డివిజన్ కు మారుస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## సింగనమల ఎమ్మెల్యేకు మడకశిర ఎమ్మెల్యే వినతి

**శింగనమల జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)** మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తాను పుట్టి పెరిగిన అలంకారాయని పేటలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సింగనమల ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. సోమవారం సింగనమలలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ఆయన వెళ్లి ఎమ్మెల్యే బండారు శ్రావణి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్కు సమస్యలతో కూడిన అర్జీ ఇచ్చారు. ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అర్జీని అందించామన్నారు.

## పొదుపు సంఘాల సమైక్య సభ్యులతో సమీక్ష సమావేశం

### ఆర్థిక అభివృద్ధికై సూచనలు





**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల సాధికారదే లక్ష్యంగా పొదుపు సంఘాల అభివృద్ధికై విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సోమవారం నాడు 16 డివిజన్ రామలింగేశ్వర నగర్ కమ్యూనిటీ హాల్ నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ, ఆర్పీలతో విక్టరీ టౌన్ లెవెల్ ఫెడరేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ఎలా, వారు తీసుకున్న లోన్లతో వారికి ఉపాధి ఎలా కలుగుతుంది వంటి విషయాలపై చర్చించారు. విక్టరీ సమైక్యవారు వారు వారు తీసుకున్న లోన్ల గురించి, పొదుపు గురించి ప్రభుత్వం వారి సంక్షేమ పథకాల గురించి సభ్యులతో చర్చించారు.ఈ సమావేశంలో విక్టరీ టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు గాయత్రి, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మీనాక్షి, విజయవాడ నగరపాలక సంస్థ సి ఓ లు, పొదుపు సంఘాల ఆర్పీలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో రైతుల కుటుంబాల్లో సంక్రాంతి సందడి

### మంత్రి నాదెండ్ల మనోహర్





**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆది వారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు."4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశామని ఆయన తెలిపారు.వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది"అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## అక్రమ మద్యంపై ఉక్కుపాదం

### ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ మార్గనిర్దేశకత్వంలో విజయవంతంగా అంతర్-రాష్ట్ర రైడ్





**విజయవాడ,జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)**అక్రమ మద్యం వ్యాపారులకు పెద్ద దెబ్బగా, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ భారీ అంతర్-రాష్ట్ర రైడ్‌కు మార్గ నిర్దేశం వహించారు. ఫలితంగా పెద్ద మొత్తంలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని, నాశనం చేశారు. పండుగల సీజన్‌లో ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు అక్రమ మద్యం రాకను అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయ ప్రయత్నంలో భాగంగా సోమవారం ఈ దాడి నిర్వహించారు . ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని మూడు సరిహద్దు గ్రామాల్లో నిర్వహించిన ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 54 మంది, ఒడిశాకు చెందిన 21 మంది మొత్తం 75 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడిలో 8400 లీటర్ల వాష్, 80 లీటర్ల అక్రమ మద్యం ధ్వంసమయ్యాయి. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ ఆదేశాలు, ఒడిశాలోని బ్రహ్మాపూర్ డిసి , విజయనగరం డిసి మధ్య సమన్వయం, సహకారం ద్వారా దాడి విజయవంతమైంది . ఈ దాడి అక్రమ మద్యం వ్యాపారులకు బలమైన సందేశాన్ని పంపడంతోపాటు అక్రమ మద్యం బెడదను అరికట్టేందుకు అధికారుల నిబద్ధతను బలపరుస్తుంది. పండుగల సీజన్ జోరందుకోవడంతో, వేడుకలు సురక్షితంగా, ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## 'అన్ని మండలాలను కరవుగా ప్రకటించండి'

**సింగనమల: జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)**అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను కరవు బృందం పర్యటించేలా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి కలెక్టర్ వినోద్ కుమార్ ను సోమవారం కోరారు. సింగనమలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్కు నారాయణస్వామి వినతి పత్రం అందించారు.

# అస్త్ర అపార్ట్మెంట్,సాయి అమరావతి హైట్స్, విఘ్నేష్ హైట్స్ అపార్టుమెంట్లకు మహర్దశ

● మొదలైన సి సి రోడ్డు నిర్మాణ పనులు ● స్థానిక చిన్న చిన్న విభేదాలు పక్కన పెట్టండి.. అభివృద్ధి ఫలాలు అందరూ ఆస్వాదించండి ● మార్చి నెల కల్లా ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తా... ● కృష్ణా నది నుండి తాగునీరు....స్థానికుల ఉల్లాసానికి పార్కు ఏర్పాటు చేస్తా ● రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు





**విజయవాడ పశ్చిమ జనవరి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ సి వి ఆర్ పై ఓవర్ బ్రిడ్జి కి పడమర దిక్కున ఉన్న అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్, సాయి అమరావతి హైట్స్ అపార్ట్మెంట్స్ కి మహర్దశ పడుతుంది. సుమారు రూ 44 లక్షల 35 వేల వ్యయంతో చేపట్టిన సి సి రోడ్డు పనులు మొదలైయ్యాయి. ఈ ప్రాంతం అభివృద్ధి పనులు కోసం కీలకమైన పాత్ర వహించిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు. ఆదివారం ఉదయం అభివృద్ధి పనులు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు అయన దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాగా దానికి స్పందించిన ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న విభేదాలు పక్కన పెట్టండి అభివృద్ధి ఫలాలు అందరూ ఆస్వాదించండని హితవు పలికారు. ఈ ప్రాంతం రూపురేఖలు మారుస్తా... వాటర్ ట్యాంక్ నిర్మిస్తాం.. కృష్ణా నది నుండి తాగునీరు రప్పించి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం...స్థానికులు ఉల్లాసంగా ఉండడానికి పార్కు ఏర్పాటు చేస్తామని ఈ ప్రాంతంలో భౌగోళిక రూపాన్ని మార్చేందుకు తాను కృషి చేస్తానని బొమ్మసాని హామీ ఇచ్చారు.ఆయన ఇచ్చిన హామీలకు స్థానికులు కరాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అస్త్ర అపార్ట్మెంట్, విఘ్నేష్ హైట్స్, సాయి అమరావతి హైట్స్ అపార్ట్మెంట్ల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# బ్యాట్మింటన్ క్రీడకు మరింత ప్రోత్సాహం

● జాతీయ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్



**మల్కాజిగిరి జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)** బ్యాట్మింటన్ క్రీడలు మరింత ముందుకు తీసుకెళ్లాలని, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బ్యాట్మింటన్ మాజీ ఇంటర్నేషనల్ క్రీడాకారుడు, నూతన అధ్యక్షుడు కే లక్ష్మణ్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ లో మరిన్ని పథకాలు సాధించే దిశగా సహకారం అందిస్తామని, వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలన్నదే మా లక్ష్యమని అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. కలిసిన వారిలో వికారాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి రమేష్, జనరల్ సెక్రటరీ యువిఎన్. బాబు, జాయింట్ సెక్రెటరీ ఆర్ సుభాష్ రెడ్డి, కోశాధికారి పివిఎల్. కుమార్, మెంబర్లు ఎం. విజయ్ కుమార్ రెడ్డి, ఆనేకాళ్ళ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల్లో విద్య ఆరోగ్యం మెరుగుపరచడమే
# కిశోరి వికాసం - 2 లక్ష్యం




**ఇబ్రహీంపట్నం, జనవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి):-** 11 నుంచి 18 సంవత్సరాల బాలికల్లో విద్య, ఆరోగ్యం, భద్రత ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడమే కిశోరి వికాసం – 2 లక్ష్యమని ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో రూరల్ మరియు అర్బన్ పరిధిలోని 21 సచివాలయాల్లో ఏఎన్ఎంలు, ఎం ఎస్కేలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, స్కూలు ఉపాధ్యాయులు, ఏడబ్ల్యూడబ్ల్యూలకు సోమవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. ఎన్ఏపీఎస్ మరియు ఎన్ఏటీఎస్ వంటి కార్యక్రమాల ద్వారా వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రతివారం ఐరన్ అండ్ పోలిక్ ఆమ్లం పంపిణీ ద్వారా రక్తహీనతను నివారించాలని సూచించారు. బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలన్నారు. బాలల లైంగిక దాడి నుంచి రక్షణ చట్టం ఫోక్సోపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్క్ షాపునకు ఐసీడీఎస్ సీడీపీవో పుష్పలత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత శర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ మనోజ్, ఏపీఎం శోభన్ బాబు, వాసవ్య మహిళా మండలి వెంకటేశ్వరరావు, ఎంఎల్ హెచ్ పీ సలోమి, ఎంఈవో పుష్పలత, టాటా ట్రస్ట్ ఎంహెచ్ఎం ఇందిర, ఐసీపీఎస్ జీవన్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు జి.రమాదేవి, సిహెచ్.మాధవి, ఎస్.కె.జాహేదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి



**అనంతపురము, జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)**అనంతపురం నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా సేవలో నిమగ్నమైన ప్రముఖ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ సోమవారం శివైక్యం చెందారు. 1995 లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాలు పాటు పనిచేశారు. ఆ సంస్థ మూతపడడంతో కొన్ని ఇతర చానల్స్ లో పనిచేశారు. 1983 లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పనిచేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువత లో కీలక పదవి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన ఆస్తులను పణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. ఆయన సమకాలికులు కోట్ల రూపాయలు ఆర్జిస్తే, విలువల కోసం కోట్ల రూపాయలను తృణప్రాయంగా త్యజించారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించనున్నారు. దేవ ప్రసాద్ మృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఆయన మృతికి సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, నవీన్ రెడ్డి, పయ్యావుల ప్రవీణ్, రమేష్ రెడ్డి, డేవిడ్, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఈ. గోపాలకృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# 18 సం. నిండని మైనర్లు వాహనాలు నడపవద్దు

**కోరుట్ల,జనవరి 06, (వార్తాప్రభ ప్రతినిధి):**18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలు నడపవద్దని, ఒకవేళ నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని కోరుట్ల ఎస్సై రామచంద్రం గౌడ్ అన్నారు.36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను భాగంగా పోలీసులు రోడ్డు భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేరళ హై స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు నడప రాదని, డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.. 18 సంవత్సరాలు లో బడిన మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని పాఠశాల వాహనాల డ్రైవర్లకు సూచించారు అన్నారు..మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు..

# 15 ఏళ్ల తర్వాత పోర్టు కాజువల్ కార్మికుల కల సాకారం

● ఎట్టకేలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఛైర్మన్ అంగముత్తు ● ఆందరి సహకారంతోనే సాధ్యం ● కార్మికులు హర్షాతి రేకాలు



**అక్కయ్య పాలెం.. జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి).** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 ఏళ్ల పాటు తమ జీవనోపాధి కోసం పోరాడిన విశాఖపట్నం పోర్ట్ కాజువల్ కార్మికులు కళ ఎట్టకేలకు సాకారం అయింది. ఈ మేరకు పోర్టు చైర్మన్ అంగముత్తు క్యాజువల్ కార్మికులకు పోర్ట్ లో ఉపాధి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం నరసింహనగర్ రైతు బజార్ వద్ద కార్మికులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆల్ ఇండియా పోర్టు అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు డి కె శర్మ పాల్గొని మాట్లాడుతూ 347 మంది కార్మికులు తమ తల్లి దండ్రులు ఉద్యోగాలు పొంది ఎన్నో ఏళ్లుగా డి ఎల్ బి, పోర్ట్ ట్రస్ట్ లో సేవలు అందిస్తున్నారని అయితే వారిని దినసరి కూలీలు గానే ఇంతవరకు పరిగినించేవారన్నారు.. తల్లిదండ్రులు ఉద్యోగాలు పొందిన పిల్లలకు ఇన్నేళ్లు తర్వాత చైర్మన్ అంగముత్తు కల్పించుకొని దినసరి నుంచి నెలసరి వేతనాలు చెల్లించడానికి అంగీకరించారని, అలాగే వారందరికీ ఇక మీదట పోర్ట్ లో నిరంతరం ఉపాధి కల్పించడానికి కూడా ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం నెరవేరిందని అయితే ఇది సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ సమావేశంలో. పోర్ట్ ట్రస్ట్ ట్రస్టీ అంజిబాబు, హె ఎం ఎస్ కోశాదికారి మంగయ్య నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు. పోర్ట్ సలహా మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,సామాజిక ఉద్యమకారులు గుండు అప్పలరాజు. బాలు, నాయుడు తదితరులు మాట్లాడుతూ ఆందరి సహకారం వల్లే కార్మికులు కల నెరవేరింది అన్నారు. కార్మికులు, వారి కుటుంబాలు కష్టాలు తీరే విధంగా చైర్మన్ నిర్ణయం తీసుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు..ఇందుకు సహకరించిన వారందరికీ వీరంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్యాజువల్ కార్మికుల తరఫున హెచ్ఎంఎస్ జాయింట్ సెక్రటరీ కె ఎస్ వర్మ మాట్లాడుతూ కార్మికులు కి ఉపాధి కల్పించిన చైర్మన్ తో పాటు ఆయా విభాగాలు ఉన్నతాధికారులకు,అన్ని యూనియన్ల నాయకులకు, కార్మికులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమావేశంలో వందలాది మంది కార్మికులు పాల్గొనగా అతిధులు ను వీరంతా ఘనంగా సత్కరించారు..



# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను -రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రారంభించిన మంత్రి సీతక్క

**అదిలాబాద్ జనవరి 06 (వార్తాప్రభ ప్రతినిధి).** రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన ప్రారంభోత్సవాల ను పార్లమెంట్ సభ్యులు నగేష్,ఎమ్మెల్సీ దండే విఠల్,ఎంఎల్ఏ పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి,ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, తదితరులతో కలిసి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రాబోయే రోజుల్లో పేద ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన రుచికరమైన భోజనాలను అందుబాటులో ఉంచాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని సూచించారు.టీటీడీసీ లో ఏర్పాటు చేసిన మహిళ సమైఖ్య సమావేశం లో మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరుల గా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అందుకు మహిళా సమైఖ్య సభ్యులు మంచిగా పనిచేసి అభివృద్ధి పథం లో ముందుకు వెళ్ళాలని,ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా బాధ్యతగా పనిచేయాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను ముందు వరసలో ఉంచాలని ఆన్నారు.ఈ సందర్భంగా1550 మంది మహిళా సమైఖ్య సభ్యులకు 102 కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# స్పీడ్ తగ్గిస్తానంటోన్న మీనాక్షి!



మీనాక్షి చౌదరి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో అమ్మడు టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ భామగా మారుతోంది. ఈ ఏడాది గుంటూరు కారం, లక్కీ భాస్కర్ తో భారీ విజయాలు అందుకుంది. దళపతి విజయ్ తో ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లో స్క్రీన్ షేర్ చేసుకుంది. పాన్ ఇండియాలో రిలీజ్ అయిన వరుణ్ తేజ్ మట్కాలోనూ నటించింది. మెకానిక్ రాకీతోనూ మురిపించింది. సింగపూర్ సెలూన్ అనే తమిళ సినిమాలోనూ కనిపించింది. ఇలా ఏడాదంతా అమ్మడు సినిమాలతో సందడి చేసింది. ఇక కొత్త ఏడాదిలో సంక్రాంతి కానుకగా సంక్రాంతి కి వస్తున్నాం? అంటూ ప్రేక్షకుల్ని పలకరించబోతుంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఇందులో అమ్మడు వెంకటేష్ కి ప్రియురాలి పాత్రలో అలరించనుంది. అయితే ఇదే ఏడాది అమ్మడు కొన్ని మార్పులకు ఛాన్స్ ఇచ్చింది. ఇకపై సినిమాలు ఎడెపెడా చేయనని...నంబర్ కోసం కాకుండా మంచి కథలు మాత్రమే ఎంచుకుని పనిచేస్తానని తెలిపింది. 2024 ఒకే ఏడాది అన్ని సినిమాలు రిలీజ్ అవుతాయని ఎప్పుడూ అనుకోలేదని..అదంతా దానంతటదే జరిగిపో యిందని చెప్పుకొచ్చింది. ఇప్పటి వరకూ ఎక్కువగా సినిమాలకే సమయం కేటాయించానని, ఇకపై కుటుంబం కోసం, తన కోసం ఎక్కువగా సమయం కేటాయించాలకుంటున్నట్లు తెలిపింది. మీనాక్షి కెరీర్ ఐదేళ్ల క్రితమే మొదలైంది. తొలి సినిమా ఇచట వాహనములు నిలుపరాదులో నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అప్పుడే త్రివిక్రమ్ ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత హిట్ ది సెకెండ్ కేస్ తో మరో హిట్ పడింది. ఖిలాడీతో వైఫల్యం ఎదురైనా మీనాక్షి జోరును ఆ ఫ్లాప్ ఆపలేకపోయింది. అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేసుకుంటూ బిజీ అయింది. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టితో అనగనగా ఒక రాజులో నటిస్తోంది. అలాగే మరో రెండు చిత్రాలు కూడా ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

## వీరమల్లు మాట పాట వినాలి..!

పవన్ కళ్యాణ్ ఒక వైపు ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉన్నా మధ్యలో ఉన్న హరి హర వీరమల్లు, ఓజీ సినిమాల షూటింగ్స్‌ను ముగించేందుకు వీలు చిక్కినప్పుడల్లా డేట్లు ఇస్తూ వచ్చాడు. ఏదో విధంగా హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. మరో వారం పది రోజుల షూటింగ్ తో సినిమా పూర్తి అవుతుంది అంటూ సమాచారం అందుతోంది. సినిమాను మార్చి 28న విడుదల చేయబోతున్నట్లు చాలా నమ్మకంగా నిర్మాతలు చెబుతున్నారు. ఈ నెలలోనే సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేస్తారనే నమ్మకంను సైతం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి మొదటి పాటను విడుదల చేయబోతున్నారు. జనవరి 6వ తారీకు ఉదయం 9 గంటల 6 నిమిషాలకు మొదటి పాట 'మాట వినాలి..' ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ సాంగ్‌ను పవన్ కళ్యాణ్ పాడటం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కీరవాణి సంగీతం అందించిన ఈ సినిమాలోని మొదటి పాటను విడుదల చేయబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆస్కార్ అవార్డ్ గ్రహీత అయిన కీరవాణి సంగీతంలో రాబోతున్న ఈ పాటకు కచ్చితంగా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. సినిమా స్థాయిని పెంచే విధంగా పాట ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈ సినిమా క్రిష్ దర్శకత్వంలో మొదలైంది. కానీ సినిమా చాలా ఆలస్యం అవుతూ ఉండటంతో ఆయన తప్పుకున్నాడు. పవన్ కళ్యాణ్‌తో పాటు చిత్ర నిర్మాతలతో సామరస్యంగా మాట్లాడుకుని తప్పుకున్నాడని తెలుస్తోంది.

# పాలమూరు పండుగ సాయన్న ముదిరాజ్ అవార్డుల మహోత్సవం.

**పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**



**హైదరాబాద్, జనవరి 6 : (వార్తాప్రభ ప్రతినిధి)** కేంద్రీయ విశ్వవిద్యాలయం పాలమూరు బిడ్డ శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలమూరు పండుగల సాయన్న ముదిరాజ్ అవార్డుల ప్రధానోత్సవం నిజాం కాలేజ్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరుపుకోవడం విశేషం. ఈ ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మరియు తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని సందేశాలు ఇస్తూ బీసీ ఉద్యమానికి కాకుండా పండుగ సాయన్న ఆశయాలను సాధించడానికి సాయి శక్తిగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. సభాధ్యక్షులు పాలమూరు బిడ్డ శివ ముదిరాజ్ పండుగ సాయన్న ఆశయాలను పోరాటాలను ముందుకు తీసుకెళ్లి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేద్దామని ముదిరాజులకు ముఖ్యంగా బీసీ లందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం బీసీలకు న్యాయం జరుగుత లేదని బీసీలందరూ ఏకమై పోరాటంతో అధికారం సాధించుకోవాలని తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ పులిబిడ్డల సింహాల ఉన్న మన బీసీలు ముదిరాజ్ బిడ్డలు తమ చరిత్రను తామే అధికారం సాధించి రాసుకోవాలని పిలుపునిచ్చారు ప్రాణానికి తెగించి పండుగల సాయన్న నిజాం ముష్కరులను బ్రిటిష్ అధికారులను ఎదిరించి పోరాటం చేశారని మనం కూడా పోరాట పటిమను ధైర్యాన్ని తెచ్చుకొని పండుగ సాయన్న లాగా తిరుగుబాటు చేయక తప్పదని బీసీలకు మరియు ముఖ్యంగా ముదిరాజులకు ఈ ఉద్యమ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తమ సందేశంలో పండుగ సాయన్న చేసిన గొప్ప పోరాటాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు పేదోళ్లకు చేసిన సహాయం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తెలతాడు మరియు భోజన ఖర్చులు పండుగ సాయన్న ఇవ్వడం గొప్ప విశేషం బ్రిటిష్ వాళ్ళు మరియు నిజాం ముష్కరులు పండుగ సాయన్నను దొంగని రావిన్ హుడ్ అని పేరు పెట్టి ప్రాణాలు తీశారు చాలా అన్యాయం పేదలకు సహాయం చేస్తూ బలవంతుడైన పండుగల సాయన్న ధనవంతులను దోచి పేదోళ్లకు అన్నం పెట్టడం జరిగింది పాలమూరు బిడ్డలు ఇప్పుడు కూడా పండుగల సాయన్నను కీర్తిస్తూ పోచమ్మ మరియు నాటకాల రూపంలోజ్ఞాపకం చేస్తున్నారు 54 శాతం ఉన్న బీసీలు అగ్రవర్ణాల వాళ్లకు అడుగు లకుమడుగులోతి డబ్బు కోసం పదవి కోసం అమ్ముడుపోవడం అంత మంచిది కాదని బీసీలందరూ ముఖ్యంగా ముదిరాజ్ జాతి 40 లక్షల భాగస్వామ్యంతో ముందుకు వస్తే 40 లక్షల యాదవులు 40 ఇతర కులాలను అందర్నీ కలుపుకొని పోరాడితే అధికారం మనది ఈ మధ్యన మేము రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసి అందరి భాగస్వాములుగా కలుపుకొని ఏకం చేసి ఐకమత్యంతో 2029లో తప్పక అధికారానికి మనం వస్తామని గంటాపత ంగా రామచంద్ర యాదవ్ పేర్కొనడం జరిగింది బీసీలు కొద్దిపాటి అభివృద్ధి చెందిన కులాలైన గౌడ్స్ యాదవులు ముదిరాజ్ మున్నూరు కాపు పద్మశాలి మిగతా కులాలను కలుపుకొని మన ఓట్లు మనకేఅని నినాదంతో సమన్వయంగా ఒకరికొకరు సహకరించుకుంటూ అధికారం హస్తగతం చేసుకుందామని బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పిలుపునివ్వడం జరిగింది రాబోయే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి కౌన్సిలర్ కౌన్సిలర్ కార్పొరేటర్ మున్సిపల్ చైర్మన్ మిగతా వాటికి మన బీసీలు అత్యధిక స్థాయిలో పోటీ చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు మన సత్తా ఏంటో మన ఓట్ల ద్వారా మనం చాటుదాం అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం మీరందరూ భాగస్వాములు కావాలని బీసీలకు ముదిరాజులకు పిలుపునిచ్చారు. పండుగ సాయన్న చరిత్రను లిఖితపూర్వకంగా పుస్తకం ఆవిష్కరించిన జనార్దన్ పోరాటం చేస్తేనే అధికారం వస్తుందని పండుగ సాయన్న పాపన్న గౌడ్ మరియు బీసీ నాయకులు ఎందరో పోరాటం చేశారు గొల్ల కొండ ను గొల్ల యాదవులే నిర్మాణం చేశారు తర్వాత గోల్కొండ గా మార్చిన నిజాం ముస్కరులు కూడా ఏమి చేయలేకపోయారు మన బీసీలు ముఖ్య భాగం కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘం జాతీయ అధ్యక్షులు విజయభాస్కర్, భావన నిర్మాణ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అనంతయ్య, వనపర్తి జిల్లా మేకల గొర్రెల పెంపకం దారిలో జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, ముదిరాజ్ పెద్దలు బీసీ పెద్దలు బీసీ నాయకులు పాల్గొని పోరాటం చేసిన నాయకులకు కార్యకర్తలకు మరియు ముఖ్యులకు పండుగ సాయన్న అవార్డులను ప్రధానం చేయడం జరిగింది.

# వార్తాప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాగిత



కృత్తివెన్ను,జనవరి 6 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వార్తా ప్రభ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను సోమవారం ఉదయం ఆవిష్కరించారు. బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేటలోని ఆయన స్వగృహం నందు ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వార్తలు ప్రచురించడంలో వార్తా ప్రభ తన ప్రత్యేకతను చాటుకుందని కితాబిచ్చారు సమాజాన్ని చైతన్య పరచడంలో మీడియాదే కీలక పాత్ర అని... ఆ కోవలోనే తనదైన శైలిలో వార్తలను ప్రచురించి ప్రజలను మరింత చైతన్య పరిచి వార్తా ప్రభ దినపత్రిక ప్రజల మన్ననలను పొందుకుంటుందని తెలిపారు సమాజంలో జరుగుతున్న మంచి చెడులు రాజకీయ అంశాలు హత్యలు దోపిడీలు ఇలా ఎన్నో అంశాలను ఎత్తిచూపడంతో పాటు నాయకులు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులను ప్రభావితం చేయడంలో దినపత్రికలు ముఖ్య భూమిక ను పోషిస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 9, 10 తేదీలలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో "సంక్రాంతి సంబరాలు"

గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : ఎన్.టి.ఆర్.స్టేడియం క్రీడాక్యాలెండర్లో భాగంగా క్రీడలతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలనే ఉద్దేశంతో స్టేడియం కమిటీ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న "సంక్రాంతి సంబరాలు" ఈ సంవత్సరం కూడా 2025 జనవరి 9 మరియు 10వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ లు తెలియజేశారు. ఈ పోటీలలో భాగంగా 9వ తేదీ ఉదయం 08.30 గంటల నుండి 09.30 గంటల వరకు ముగ్గులపోటీలు, ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 6.00 గం॥ వరకు గంగిరెద్దుల ప్రదర్శన, ఉదయం 09.30 గంటల నుండి 10.30 గంటల వరకు వంటలపోటీలు, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పండ్లు మరియు కూరగాయలు కార్వింగ్ (డిజైన్) పోటీలు, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు 35సం॥ల లోపు స్త్రీలకు మరియు 35 సం॥ల పైబడిన స్త్రీలకు విడివిడిగా మ్యూజికల్ చైర్ పోటీలు, మధ్యాహ్నం 02.00 గంటల నుండి 03.00 గంటల వరకు 35 సం॥ల లోపు స్త్రీలకు మరియు 35 సం॥ల పైబడిన స్త్రీలకు విడివిడిగా లెమన్ మరియు స్పూన్ పోటీలు, మధ్యాహ్నం 3.30 గం॥లకు కోలాటం పోటీలు, నిర్వహించబడును. మరియు 10వ తేదీ ఉదయం 09.00 గం॥లకు "కబడ్డీ పోటీలు" ఉదయం 10.00 గం॥ల నుండి 11.00 గంటల వరకు 12 సం॥ల లోపు బాలబాలికలకు మరియు 15 సం॥లలోపు బాలబాలికలకు విడివిడిగా స్లో సైక్లింగ్ పోటీలు, ఉదయం 11.30 గంటలకు 'కర్రసాము ప్రదర్శన' మధ్యాహ్నం 02.00 గంటలకు 'గాలిపటాల ప్రదర్శన', మధ్యాహ్నం 3.00 గం॥లకు 12 సం॥ల లోపు బాలబాలికలకు మరియు 15 సం॥లలోపు బాలబాలికలకు విడివిడిగా స్కిప్పింగ్ పోటీలు, సాయంత్రం 04.00 గంటలకు 12 సం॥లలోపు బాలబాలికలకు మరియు 15 సం॥లలోపు, బాలబాలికలకు టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుట) పోటీలు నిర్వహించబడును. (టగ్ ఆఫ్ వార్ పోటీలలో పాల్గొను బాలబాలికలు టీమ్కు ఐదుగురు మించి ఉండరాదు, ఒక స్కూల్ నుండి ఒక్క టీమ్ మాత్రమే, టీమ్కు బాలురు - ఐదుగురు, బాలికలు -ఐదుగురు మాత్రమే పాల్గొనవలెను), సాయంత్రం 5.00 గంటల నుండి కూచిపూడి నాట్య ప్రదర్శన మరియు శ్రీ లోయ రాధాకృష్ణ చే మాయలపకీర్ ఏకపాత్రాభినయం నిర్వహించబడును. పైన పేర్కొన్న పోటీలలో పాల్గొనువారు ఆధార్ కార్డ్ జిరాక్స్ మరియు హెడ్మాస్టర్ నుండి స్కూల్ టీమ్ సర్టిఫికెట్లు తీసుకొని వచ్చిన బాలబాలికలను మాత్రమే అనుమతించబడును. గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ఇవ్వబడును. కావున పాల్గొనదలచిన వారు 8వ తేదీ సాయంత్రం 6.00 గం॥లలోపు పేర్లు స్టేడియం ఆఫీసునందు నమోదు చేసుకొనవలయును. వివరముల కొరకు స్టేడియం ఫోన్ నెం: 9642211444, 8142311444 లను సంప్రదించగలరు.



# శ్రీ కృష్ణ యాదవ సంఘం వార్షికోత్సవం..



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం 12వ వార్షికోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జగన్నాథపురం లోని విడిది ఇల్లు (నిమ్మగడ్డ నాని గారి బిల్డింగ్) నందు 2024 సంవత్సరంలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం నకు సహకారం అందించిన దాతలకు చిరు సన్మాన సత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఆనంద్, బొగ్గరపు తిరుపతయ్య, పులిపాక రామ్మోహన్ రావు, జాజుల మునీంద్ర, నవభారత్ ఖాదీ స్టోర్స్ సయ్యద్ గఫార్, ఎల్.ఐ.సి. ఏజెంట్ అజయ్ కుమార్, బత్తుల ప్రసాద్, ఎం శివ, నర్రా మనోజ్ చౌదరి, గుంటక శ్రీకాంత్, సరిపల్లి శ్రీనివాస రెడ్డి, బట్రాజు కోటయ్య, గొరిపర్తి సతీష్ కుమార్, తలకొండ సత్యనారాయణ రావు, మెరుగుమాల రవి, కంతేటి హరిబాబు, పెద్దిబోయిన సత్యనారాయణ రావు, కరేటి రామచంద్ర రావు, సజ్జ చౌదరి, జాజుల తాతరావు, కుంభం మోహనరావు, మాకుల సత్యం, ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీ.కే.ఆర్ & వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాల లో డేటా అనాలసిస్ పై జాతీయ స్థాయి కార్యశాల



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు వీ.కే.ఆర్ కంప్యూటర్ బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి గంజి వెంకట రత్నం పర్యవేక్షణలో "డేటా అనాలసిస్ యూజింగ్ పైథాన్" పై వారం రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి కార్యశాలను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ డేటా సైన్స్ వినియోగంతో దేశం పారిశ్రామికంగా, ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వైద్య రంగంలో డేటా సైన్స్ ను ఉపయోగించడం వలన ప్రజల ఆరోగ్య స్థితిగతులు బాగుంటాయన్నారు. నేటి తరంలో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ మొదలగు సబ్జెక్ట్ లను విద్యార్థులు నేర్చుకోవడం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ కళాశాలలోని బీ.టెక్ విద్యార్థులకు వారం రోజులపాటు వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులకు నిశితంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కి చెందిన శిక్షణా నిపుణులు బోధిస్తారు. డీన్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి గంజి వెంకటరత్నం మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు యూనివర్సిటీ పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులలో ప్రయోగాత్మక సరళిని పెంపొందించడానికి తరచూ కార్యశాలలను, సెమినార్ లను ఆయా రంగాలలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్ ల ద్వారా ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని అన్నారు. కార్యశాలకి సమన్వయకర్తగా కె.లక్ష్మి ప్రసన్న వ్యవహరిస్తారు.

# వార్తప్రభ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఐ అర్జున్..



పెనుగంచిప్రోలు,జనవరి 6 (వార్తాప్రభ) : వార్త ప్రభ దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను పెనుగంచిప్రోలు పోలీసు స్టేషన్ లో సోమవారం ఎస్ ఐ. అర్జున్ ఆవిష్క రించారు,ఈ సందర్భంగా ఎస్ ఐ అర్జున్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం వారి సమస్యలు కోసం నిత్యం పోరాడుతూ ప్రతి ఒక సమస్య పై ప్రభుత్వం కు తెలిసే విధాంగా ప్రతి పక్షలకు ప్రజల కు తెలిసే విదంగా వార్తలు రాస్తూ ప్రజల కోసం పని చేస్తున్న వార్త ప్రభ పత్రిక లో పనిచేస్తున్న వారికి ప్రజల కు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయు లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా ట్యాక్స్ ప్రొఫేషనల్ అసోసియేషన్ గుడివాడ నూతన కార్యవర్గం ఎన్నిక..



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా ట్యాక్స్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్, గుడివాడ కార్యవర్గం కాలపరిమితి డిసెంబర్ 2024 తో ముగిసి ఉన్నందున నూతన కార్యవర్గమును ఈనెల 4వ తేదీ సాయంత్రం గుడివాడ డివిజన్ అక్కౌంటెంట్స్ అసోసియేషన్ ఆఫీసు నందు 1-1-2025 నుండి 31-12-2026 సంవత్సరం కు నూతన కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడాల వెంకట రమణ కుమార్ (గుడివాడ), కార్యదర్శిగా కె వి ఎస్ ఎస్ హెచ్ ఫణి కృష్ణ (గుడివాడ), కోశాధికారిగా తాడికొండ బాపణయ్య (గుడివాడ) ఉపాధ్యక్షులుగా జె వి వి కుమార్ బాబు (గుడివాడ) కరెడ్ల గోవింద రాజారావు (వుయ్యూరు) లంకా రాజశేఖర్ (గన్నవరం)లు సహాయ కార్యదర్శులుగా గ్రంధి హేమంత్ (కంకిపాడు), రెండుచింతల పూర్ణ లక్ష్మి కుమార్ (వుయ్యూరు), గాజుల బాలాజీ (హనుమాన్ జంక్షన్) లు మరియు కార్యవర్గ సభ్యులు గా కె సిహెచ్ వి కిరణ్ కుమార్ (గుడివాడ), లంక సాయి సీతారాం (గన్నవరం) లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పీఎంఎఫ్ఎంఈ రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

- అర్హులైన వారు ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జనవరి 6 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎస్ఈఈడీఏపీ), డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా క్రెడిట్ లింక్డ్ సబ్సిడీతో చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా రిసోర్స్ పర్సన్స్గా నియమించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఇద్దరు రిసోర్స్ పర్సన్లను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పథకానికి అర్హులను గుర్తించడం, పథకం వివరాలు వివరించడం, డీపీఆర్ల రూపకల్పన, రుణాలను సమకూర్చడంలో సహాయం వంటి పనులు రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తారన్నారు. రిసోర్స్ పర్సన్లకు స్థిరమైన వేతనం కాకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని, పథకం కింద లబ్ధిదారుడు బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ. 10 వేలు, డీపీఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తర్వాత మరో రూ. 10 వేలు అందిస్తారని వివరించారు. 2024, నవంబర్ 1 నాటికి 21-30 ఏళ్లుండి, డిగ్రీ చదువుకున్న యువతీయువకులు రిసోర్స్ పర్సన్కు దరఖాస్తు చేసుకోవచ్చని, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండటంతో పాటు ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లేదా నేచరల్ డెవలప్మెంట్ కార్యకలాపాల్లో అనుభవమున్న వారికి లేదా స్థానిక మండలాల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులైన వారు https://forms.gle/34TwTSQV8iSUMV8P6 లింక్ ద్వారా ఈ నెల 8వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8019099919లో సంప్రదించొచ్చని తెలిపారు.

# వైభవముగా ధనుర్మాస మహోత్సవములు.. ఇ.ఓ. గోపాలరావు



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : గుడివాడ -పాటిమీద, జగన్నాధ పురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో డిశంబరు 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు వార్షిక ధనుర్మాస మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించుట జరుగుచున్నది. అందులో భాగముగా.. ఈనెల 8వ తేదిన శ్రీ వెల్లిపుత్తూరు నుంచి విచ్చేసిన వేదపండితులు శ్రీ గోదా అమ్మవారి చిలుక పూలదండ మరియు శ్రీ అమ్మ వారి సారేనుమాజీ ధర్మకర్తల చైర్మెన్ మరియు వార్షిక ధనుర్మాస కళ్యాణ కర్త చలసాని ఇందిరా రమణ రావు స్వగృహము, గుడివాడ రైల్వేస్టేషన్ వద్ద నుండి పంచాయితీరాజ్ అతిథి గృహం మీదుగా వేద మంత్రోచ్చారణ నడుమ మేళతాళములతో, కోలాట నృత్య ప్రదర్శన మరియు గోవింద నామస్మరణ, భజనలతో గొప్ప ఊరేగింపుగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంనకు ప్రవేశించి శ్రీ అమ్మ వారి రథోత్సవములో పాల్గొనుట తదుపరి శ్రీ స్వామి అమ్మవార్లకు "ముత్యాల హారతి" కార్యక్రమములు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాల రావు తెలియజేశారు. సదరు కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అనధికారులు కార్యక్రమము తిలకించుటకు విచ్చేయవలసినదిగా.. ఈ.ఓ. గోపాల రావు కోరారు.

# అర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- అర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : గుడివాడ నియోజవర్గం లోని ప్రతి పేద కుటుంబానికి, చిరువ్యాపారుల సమస్యలు, పేద విద్యార్థుల విద్యకు అర్యవైశ్య కార్పొరేషన్ ద్వార నిధులు తీసుకువచ్చి ఆదుకోవడం తన భాధ్యత అని రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ అన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులో అర్యవైశ్య సంఘాలు, అర్యవైశ్య యువత అధ్వర్యంలో గోకవరపు సునీల్ను దుశ్శాల్వ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అర్యవైశ్య సంఘల నాయకులు తిరివీధి సుబ్బరావు, బెజవాడ బజేశ్వరరావు, కృష్ణాప్రసాద్, కొల్లి పవన్, శ్రీనివాస్, సుబ్బారావులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుల సహకరంతో అర్యవైశ్యులకు పెద్దపీఠ వేసి గోకవరపు సునీల్కు రాష్ట్ర కార్పొరేషన్లో చోటు కల్పించడం తమ అదృష్టమన్నారు. అర్యవైశ్యులలో ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన వారు అనేక మంది ఉన్నారన్నారు. వారికి వ్యాపారం నిర్వహించుకోవడం కోసం బ్యాంకుల ద్వారా రుణాలు, పరిశ్రమలలో ఉద్యోగాలు, ఉన్నత విద్యకు సహాకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య ప్రముఖులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ మహిళా ఉద్యోగులకు "5" స్పెషల్ క్యాజువలీవ్స్ మంజూరు..

- ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం హర్షం..



గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) : నవంబరు 8వ తేదీన కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ వారిచే, టి.ఎం.ఎల్. విజయవాడలో జరిగిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ని మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ని కోరడం జరిగినది.. మహిళలకు 5 అదనపు స్పెషల్ సాధారణ సెలవులు మంజూరు చేయవలసిందిగా అధ్యక్షులు బీరం వెంకటరమణ కోరడం జరిగింది. అలాగే దీనితో పాటు నాలుగు అదనపు డిమాండ్లు కోరడం జరిగినది. గ్రంథాలయాల టైమింగ్ పాత విధానం అమలు చేయుట గురించి, ఎఫ్ఆర్ఎస్ నిబంధనలు సడలింప వలసినదిగా, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల రెమ్యూనరేషన్ పెంపు గురించి అలాగే సమ్మర్ క్యాంపులు బిల్లుల మంజూరు మరియు వారోత్సవాల బడ్జెట్ పెంపు గురించి.. ఆనాటి నుండి తరచు కార్యదర్శి వారి దృష్టికి సమస్యను తీసుకురావటం, కార్యదర్శి గారు, సంచాలకుల వారి అనుమతి కొరకు ప్రయత్నించడం జరిగినది. గౌరవ సంచాలకుల వారు మరియు ఉప సంచాలకుల వారు.. మన సంస్థ కార్యదర్శి వారు సానుకూలంగా స్పందించి ఉమెన్ స్పెషల్ క్యాజువల్ లీవ్ 05 రోజులు ( రెగ్యులర్/ అవుట్ సోర్స్ ) మహిళా ఉద్యోగులకు అమలు చేయుటకు అంగీకరించి ఉత్తర్వులు ఇచ్చినందుకు మా సంఘం తరపున మరియు మహిళా ఉద్యోగుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. మిగిలిన 4డిమాండు లు పై కార్యదర్శి సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు మంజూరు చేయిస్తారు అని ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బీరం వెంకటరమణ ఆశాభావం వ్యక్తం చేశారు.



గుడివాడ పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నెలవారీ పెన్షన్ లో భాగంగా పేద కళాకారులకు, పట్టణ (కళాకారుల సంఘం గుడివాడ) వారు నిర్వహిస్తున్న ప్రతినెలా 22 మంది పేద కళాకారులకు ఒక్కొక్కరికి 1000, చొప్పున 22,000 రూపాయలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.వి.జీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల నుద్దేశించి మాట్లాడుతూ తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. పట్టణ కళాకారుల సంఘం సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, పట్టణ కళాకారుల సంఘం అధ్యక్షులు కొడాలి రాజా, కోశాధికారి ఎస్ కోటేశ్వరి, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, కార్యవర్గ సభ్యులు సలాది మల్లికార్జునరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జనవరి 6 (వార్తాప్రభ) :

# పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుంది

- రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్
- కూటమి ప్రభుత్వంలో భాషా, కళా, సాంస్కృతిక, పుస్తక వికాసం జరుగుతుందని వెల్లడించిన మంత్రి దుర్గేష్

(మొదటి పేజీ తరువాయి)

తానే పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం మానేస్తే చరిత్ర సమాప్తమవుతుందని, పుస్తక పఠనం కొనసాగించడం ద్వారా చరిత్ర అంతకంతకూ పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనానికి వయసుతో సంబంధం లేదన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ విద్య అవసరమే కానీ వాటితో పాటు పుస్తకపఠనం అలవరుచుకోవాలని, ఆకలింపు చేసుకునే విధానాన్ని అలవరుచుకోవాలని తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్న వాళ్లవుతారని తెలిపారు.భవిష్యత్ లో ఏదేని కంపెనీలో ఉద్యోగం కోసం వెళ్లినప్పుడు గ్రూప్ డిస్కషన్ అనే ప్రక్రియలో ఏదైనా విషయాన్ని చెప్పదలుచుకుంటే కచ్చితంగా పుస్తకం చదివిన నేపథ్యం ఉంటేనే రాణించగలుగుతారన్నారు. వ్యక్తిత్వాన్ని నిర్మించే పుస్తకాలు చదవడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సూచించారు. దేశాన్ని ఉత్తమంగా మలుపుతిప్పే పౌరులుగా ఎదగాలన్నదే తమ కోరిక అని మంత్రి పేర్కొన్నారు.పాఠాలు చెప్పే అధ్యాపకులైనా, ఇంట్లోని తల్లిదండ్రులైనా పుస్తక పఠనం ద్వారానే వారి పిల్లలను సమగ్రమైన పిల్లలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పుస్తకాలు చదవడంపై విద్యార్థులు అభిరుచి పెంచుకోవాలని సూచించారు. పుస్తకాలు చదివి జీవితంలో ఉన్నతస్థానంలో ఉన్నవారు కోకొల్లలుగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో చిన్ననాటి నుండే ఎమ్మెస్కో ద్వారా గొల్లపూడి వెంకటరమణ తదితర చాలా పుస్తకాలు చదివానని మంత్రి గుర్తుచేసుకున్నారు. ఇటీవల ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సాహితీ పర్యాటకం అనే ప్రస్తావన తీసుకొచ్చారని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకొని సాహితీ పర్యాటకాన్ని పెంపొందించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అలాంటి ప్రదేశాలను సందర్శించి పుస్తకం పఠిస్తే సరస్వతీ కటాక్షం లభిస్తుందని మంత్రి సూచించారు. రాబోయే రోజుల్లో సాహితీ పర్యాటక ఆవశ్యకత పెరుగుతుందన్నారు. తన అభిమానులు ఎవరైనా భాషా పరిరక్షకులుగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించిన మాటలను మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తెలుగు భాషపై అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మాతృభాషను కాపాడుకోవాలని, తెలుగును తృణించరాదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇంగ్లీష్, తెలుగు మీడియాలు రెండూ ఉండాలన్న అంశానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జీతం కోసం ఆంగ్ల భాష, జీవితం కోసం తెలుగు భాష అని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, రచయిత, సుప్రసిద్ధ కవి కె.శ్రీనివాస్, కవి చంద్రశేఖర్ రెడ్డి, యువ సాహితీ వేత్త రమేష్ కార్తీక్ నాయక్, పుస్తక మహోత్సవ కార్యక్రమ నిర్వాహకులు విజయ్ కుమార్, మనోహర్ నాయుడు, బాబ్జి, విద్యార్థినీ విద్యార్థులు, పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188